RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 78, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 30 - జూన్ - 2025 , వెల రూ.5/-

## బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..
# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

2లో

## భారత్‌పై పాక్ దుష్ప్రచారం..
# 'ఆర్మీ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి మీ పనే'..



ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి 13మంది సైనికులు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటనను పాకిస్తాన్ భారత్ పైకి నెట్టేసింది. తమ దేశ సైనికుల మరణానికి భారత్ కారణమని ప్రచారం చేస్తోంది. అయితే, పాక్ ప్రచారాన్ని భారత్ ఖండించింది. పాక్ చేస్తున్న ప్రచారం ఆమోదయోగ్యం కాదంటూ ఆదివారం విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా

2లో

# తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..



2లో

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు.



2లో

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం

- ★ కేసీఆర్, కేటీఆర్‌ల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదన్న టీపీసీసీ చీఫ్
- ★ మహా న్యూస్ పై బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండన
- ★ సినీ ప్రముఖులు, జడ్జిల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చింది? అంటూ ప్రశ్న

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

- ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్
- ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ
- "అమాత్యా మేలుకో, పప్పు నిద్ర వదులు" అంటూ ఘాటు వ్యాఖ్యలు



వివరాలు 2లో..

అమరావతి: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి

## 2026 మార్చి 30 లోపు
# దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

### నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

- ★ నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా
- ★ స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు
- ★ తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది
- ★ కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసింది
- ★ నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి



2లో

నిజామాబాద్: నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం. నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు..

## దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఓటింగ్..
# చరిత్ర సృష్టించిన బీహార్!

- మూడు జిల్లాల్లోని మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా అమలు
- వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల సౌలభ్యం కోసం ఈ-ఓటింగ్ విధానం
- మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఓటు వేసే అవకాశం




ఢిల్లీ: భారత ఎన్నికల చరిత్రలో సరికొత్త అధ్యాయానికి బీహార్ శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఫోన్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ఈ నూతన ఈ-ఓటింగ్ ప్రక్రియను అమలు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ప్రకటించారు.



2

### చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు

కేటీఆర్ ఉద్యమం నుంచి వచ్చారు, చంద్రబాబులా దొడ్డిదారిలో రాలేదన్న ప్రవీణ్ కుమార్

కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

## తెలంగాణలోని రైతు కూలీలకు భారీ శుభవార్త.. ఎకౌంట్ లో రూ. 6,000 జమ..!



2లో

### రైతుల సంక్షేమమే ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ
### "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద
### భూమి లేని వ్యవసాయ కూలీలకు సాయం

హైదరాబాద్: రైతుల సంక్షేమమే ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒక్కో పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇటీవలే రైతు భరోసా పథకం నిధుల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం రికార్డు వ్యవధిలో విజయవంతంగా పూర్తిచేసింది. మొత్తం 69.39 లక్షల మంది రైతులకు గాను రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో

## ఏపీలో మూడురోజులు వర్షాలు.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు..



2

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే వచ్చాయి. ఇక ఈసారి విస్తారంగా వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ అధికారులు పదే పదే చెప్పటంతో రైతులు కూడా ముందస్తుగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. అయితే ఊహించని విధంగా మేలో వర్షాలు కురవగా జూన్ మాసంలో పెద్దగా వర్షాలు కురవలేదు. అడపాదడపా పడిన చినుకులు తప్ప గడచిన 25 రోజుల్లో పెద్దగా వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు.

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

- ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు
- రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త
- 2029 ఎన్నికలే నా టార్గెట్.
- ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం



వివరాలు 2లో..

అమరావతి: వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తానని తేల్చిచెప్పారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

"రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకున్నాం. వైకాపా పాలనతో రాష్ట్రం ధ్వంసమైంది. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాం. వారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్లలో మనం ఏం చేయాలనేదానిపై ఇప్పటికే చర్చించాం. ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల ఆకాంక్షలను మనంనెరవేర్చాలి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేశాం. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. 2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే

# మనం ఆ తప్పు చేయకూడదు



2లో

- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా పనిచేయాలని శ్రేణులకు పిలుపు
- వైసీపీలా అహంకారానికి పోవద్దని కార్యకర్తలకు గట్టి హెచ్చరిక
- కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొత్త కార్యక్రమం

అమరావతి: అధికారం చేతికి వచ్చిందన్న అలసత్వం ప్రదర్శించవద్దని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తమ పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ పతనాన్ని ఉదాహరణగా చూపుతూ, అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన గట్టిగా హెచ్చరించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "151 సీట్లు గెలిచిన పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందంటే



2లో

## ఇక మీకు రఫా రఫానే...
# పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!

### తాడిపత్రిలో మరోసారి భగ్గుమన్న రాజకీయ వైరం
### తాను మూడు రోజులు ఊళ్లో ఉండటం లేదని జేసీ ప్రకటన

అమరావతి: అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని,

## బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ.. బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## భారత్‌పై పాక్ దుష్ప్రచారం..
## 'ఆర్మీ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి మీ పనే'..

మొదటి పేజీ తరువాయి

పాక్ చేస్తున్న ప్రచారం ఆమోదయోగ్యం కాదంటూ ఆదివారం విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా హెచ్చరికలు జారీ చేశారు. జూన్ 28న పాక్ ఉత్తర వజీరిస్తాన్ జిల్లా ఖైబర్ పఖ్తునా?్వలో ఆర్మీ సైనికులు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ని ఓ అగంతకుడు పేలుడు పదార్థాలు నిండిన వాహనంతో ఢీ కొట్టారు. ఈ ఘటనలో 13మంది ఆర్మీ సైనికులు మరణించగా..10 మంది గాయాలయ్యాయి. 13 మంది సాధారణ పౌరులు గాయపడినట్లు ప్రముఖ పాక్ మీడియా సంస్థ డాన్ తెలిపింది. ఈ దాడి వెనక భారత్ ఉందంటూ పాకిస్తాన్ అధికారంగా చేసిన ప్రకటనను ఖండించింది. వజీరిస్తాన్‌లో పాక్ ఆర్మీ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో భారత్ ప్రమేయం ఉందని పాక్ అధికారికంగా ప్రకటన చేసింది. ఆ ప్రకటనను మేం ఖండిస్తున్నాం. ఆమోదయోగ్యం కాదని..విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

పాక్ మీడియా ఏమంటోంది

దక్షిణ వజీరిస్తాన్‌లో నిఘా ఆధారిత ఆపరేషన్ లో ఇద్దరు సైనికులు మరణించి, 11 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిన కొద్ది రోజులకే ఈ దాడి జరిగిందని డాన్ పేర్కొంది. పలు నివేదికల ప్రకారం, 2021లో కాబూల్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో హింస గణనీయంగా పెరిగింది. తమ దేశంలో తమ గడ్డను ఉపయోగించుకొని దాడులకు తెగబడుతోందని తాలిబాన్ల ప్రభుత్వంపై పాక్ ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఆ ఆరోపణల్ని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధులు ఖండించారు. కాగా,ఖైబర్ పఖ్తునా?్వ, బలూచిస్తాన్ రెండింటిలోనూ ప్రభుత్వంతో పోరాడుతున్న సాయుధ గ్రూపులు ఈ సంవత్సరం ప్రారంభం నుండి జరిపిన దాడుల్లో దాదాపు 290 మంది మరణించారు. వారిలో ఎక్కువ మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

## తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..

మొదటి పేజీ తరువాయి

ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

## వాళ్లిద్దరికీ తెలియకుండా
## ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం

హైదరాబాద్: తెలంగాణను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఒక మీడియా ఛానల్‌పై బీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. వివిధ వర్గాల ఫోన్లను ట్యాప్ చేయడంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజకీయ నేతలే లక్ష్యమైతే, వారి కుటుంబ సభ్యులైన మహిళల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సినీ తారలు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్యల వల్ల ఎంతో మంది కుటుంబాల్లో లేనిపోని చిచ్చు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీ ప్రముఖుల వ్యక్తిగత సంభాషణలను దొంగచాటుగా వినాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ఏదైనా విషయంపై అభ్యంతరాలు ఉంటే, ప్రజాస్వామ్యంలో చట్టపరంగా పోరాడాలని, అంతేగానీ మీడియా సంస్థలపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకత్వం ఇటువంటి దాడులను ప్రోత్సహించవద్దని, చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజానిజాలు విచారణలో తేలతాయని, బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన అన్నారు.

## చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత
## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు




హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహ పలువురు నేతలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ విషయంలో ఒకలా, ఇతరుల విషయంలో మరోలా వ్యవహరిస్తూ తమ రెండు నాల్కల ధోరణిని బయటపెట్టుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి జరిగిందని ఆరోపణలు రాగానే ఖండనలు గుప్పిస్తున్న నేతలు, గతంలో జరిగిన ఘటనలను ఎందుకు విస్మరించారని ఆయన నిలదీశారు. "బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చంద్రబాబులా దొడ్డిదారిలో రాజకీయాల్లోకి రాలేదు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడి, ఇప్పటికీ ఉద్యమ సంబంధిత కేసులు ఎదుర్కొంటున్న నాయకుడు ఆయన" అని అన్నారు. అలాంటి కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మహా న్యూస్ అభ్యంతరకర థంబ్‌నెయిల్స్ పెట్టినప్పుడు చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, నేతల తీరును ప్రవీణ్ కుమార్ తప్పుబట్టారు. "గతంలో టీడీపీ కార్యకర్తలు డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థపై దాడి చేసినప్పుడు చంద్రబాబు ఎందుకు స్పందించలేదు? ఇప్పుడు మహా న్యూస్‌పై దాడి జరిగిందని తెలియగానే పవన్ కల్యాణ్, చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీపీఐ నేతలు ఖండిస్తున్నామని అరవడం విడ్డూరంగా ఉంది. చంద్రబాబుకో న్యాయం, కేటీఆర్‌కో న్యాయమా?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీలో తన భార్యను వైసీపీ నేత కొడాలి నాని దుర్భాషలాడారని ఆరోపిస్తూ చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రెస్ మీట్ పెట్టి ఏడ్చిన విషయాన్ని ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. "తన కుటుంబం విషయంలో అంతలా స్పందించిన చంద్రబాబు, కేటీఆర్ వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని నిలదీశారు.

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

మొదటి పేజీ తరువాయి

2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు

బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయం. కేంద్రం మనకు బాగా సాయం చేస్తోంది. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. ఇంకా చాలా పరిష్కరించాలి.. అదే మన లక్ష్యం. సేవ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. ప్రతి రైతుకూ రూ.20వేల సాయం చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేశాం. రాజధాని ప్రాంతంలో పనులను పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ఇచ్చింది. రాబోయే ఏడాదిన్నరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగైదు నెలల్లో అది లాభాల బాట పడుతుంది. క్రిష్ సిటీలో పనులు ప్రారంభయ్యాయి. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి 703 సేవలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల అవినీతి



తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించే అవకాశం ఉంటుంది. పాలసీలు ఎంత మంచివైనా అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండాలి. రాష్ట్రానికి అనేక పెద్ద కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శ్రీకారం చుట్టాం.

రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త

భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మనపై ఉంది. ప్రజాసేవ చేసే కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం. నిత్యం ప్రజల మధ్య ఉంటేనే సాయం చేయగలం.. లేకుంటే ఏమీ చేయలేం. చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందాం. మన ప్రవర్తన, అలవాట్లలో తప్పులుంటే మార్చుకుందాం. కొందరు ఎమ్మెల్యేలను పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా. మొహమాటం లేదు.. వారి తప్పులు స్పష్టంగా చెబుతున్నా. రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వివేకాను దారుణంగా చంపేసి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమయ్యారు. నిందితులను అప్పుడే అరెస్ట్ చేసుంటే ఫలితాలు మరోలా ఉండేవి. కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశాం. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా రాజకీయాలు చేస్తున్నారు. గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ సత్తెనపల్లి పర్యటనలో కారు కింద వ్యక్తి పడినా కనీసం పట్టించుకోలేదు. తప్పులు చేస్తే ఆధారాలు చూపిస్తాం.. కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భద్రత కల్పించడమే మన ప్రథమ కర్తవ్యం.

2029 ఎన్నికలే నా టార్గెట్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ చనిపోతే మనమే కారణమన్నారు. నిజం గడప దాటేసరికి అబద్ధం ఊరంతా చుట్టి వస్తుందని గ్రహించాలి. ప్రజలకు వాస్తవాలు చెప్పడంతో నేతలంతా ముందుండాలి. సోషల్ మీడియా యుగంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అక్కడ దారుణంగా వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. 2029 ఎన్నికలే నా టార్గెట్. పనితీరు బాగా లేకుంటే మొహమాటం లేకుండా గుడ్‌బై చెప్పేస్తా. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పనిచేస్తున్నాం. ఏళ్లు.. నెలలు.. రోజులు.. గంటలు కూడా లెక్కిస్తున్నా. తానా, ఆటా అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దు. అలా వెళ్తే టాటా చెప్పేస్తా. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? పరిశీలిస్తున్నా. మొదటి ఏడాది పాలన పూర్తయింది.. రెండో ఏడాది ప్రారంభమైంది. నెల రోజులపాటు ప్రతి గడపకూ నేతలు వెళ్లాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఓటింగ్.. చరిత్ర సృష్టించిన బీహార్!

మొదటి పేజీ తరువాయి

నూతన ఈ-ఓటింగ్ ప్రక్రియను అమలు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ప్రకటించారు. ఈ వినూత్న ప్రయోగంతో బీహార్ దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది.

ఎందుకీ కొత్త విధానం?

శారీరక అనారోగ్యం, వృద్ధాప్యం లేదా ఇతర ప్రాంతాల్లో ఉండటం వంటి కారణాలతో పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్ల సౌలభ్యం కోసమే ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చినట్టు దీపక్ ప్రసాద్ వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, వలస ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటి నుంచే ఓటు వేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. నిన్న పాట్నా, రోహ్‌తాస్, తూర్పు చంపారన్ జిల్లాల్లోని ఆరు మున్సిపల్ కౌన్సిళ్లకు జరిగిన పోలింగ్‌లో ఈ-ఓటింగ్ విధానాన్ని అమలు చేశారు.

ఓటు వేసే ప్రక్రియ ఎలా ఉంటుంది?

ఈ-ఓటింగ్ కోసం ఓటర్లు తమ మొబైల్ ఫోన్‌లో 'ఈ-ఎస్ఈసీబీహెచ్ఆర్' అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత తమ ఓటరు జాబితాతో అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. ప్రస్తుతం ఈ యాప్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మాత్రమే అందుబాటులో ఉంది. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్), బీహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్తంగా ఈ యాప్‌ను అభివృద్ధి చేశాయి. మొబైల్ ఫోన్ లేని వారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ఒక మొబైల్ నంబర్ నుంచి ఇద్దరు రిజిస్టర్డ్ ఓటర్లు మాత్రమే లాగిన్ అయ్యేందుకు అనుమతిస్తారు. ప్రతి ఓటు చెల్లుబాటును వ్యక్తిగత ఐడీలతో పోల్చి చూసి నిర్ధారిస్తారు. ఈ కొత్త విధానంపై జూన్ 10 నుంచి 22 వరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 10,000 మంది ఈ-ఓటింగ్ కోసం నమోదు చేసుకున్నారని, యాప్, వెబ్‌సైట్ ద్వారా సుమారు 50,000 మంది ఓటు వేసినట్టు అధికారులు అంచనా వేశారు.

భద్రతకు పటిష్ఠమైన ఏర్పాట్లు

ఈ-ఓటింగ్ విధానంలో భద్రతపై తలెత్తే సందేహాలకు దీపక్ ప్రసాద్ సమాధానమిచ్చారు. అత్యంత పటిష్ఠమైన డిజిటల్ భద్రతను ఏర్పాటు చేశామని ఆయన హామీ ఇచ్చారు. "బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, ఫేస్ మ్యాచింగ్, స్కానింగ్ వంటి అత్యాధునిక ఫీచర్లతో ఈ వ్యవస్థను రూపొందించాం. దీనివల్ల ట్యాంపరింగ్‌కు ఎలాంటి ఆస్కారం ఉండదు" అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఉపయోగించే వీవీప్యాట్ తరహాలోనే ఒక ఆడిట్ ట్రయల్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశామని, ఇది ప్రక్రియ విశ్వసనీయతను మరింత పెంచుతుందని తెలిపారు. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, ఆ ఎన్నికల్లో కూడా ఈ మొబైల్ ఓటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తారా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...
## ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన "అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## 2026 మార్చి 30 లోపు
## దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు.

తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం..

తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు" అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

## ఇక మీకు రఫా రఫానే...
## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!

మొదటి పేజీ తరువాయి



తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, లేదంటే కూల్చివేస్తారేమోనని జేసీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఇక మీకు రఫా రఫా తప్పదని హెచ్చరించారు. తాజాగా తన అనుచరులతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఊరికి వెళుతున్నా. ఓ మూడు రోజుల్లో నీ ఇంటిని ప్రొక్లైనర్ పెట్టి కూల్చేస్తారేమో.. కాపాడుకో పెద్దారెడ్డి. నీకోసమే కాచుకుని ఉన్నారు" అంటూ బహిరంగంగా హెచ్చరించారు. తన కార్యకర్తలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇన్నాళ్లూ తానే వారిని అదుపు చేస్తూ వచ్చానని తెలిపారు. "మా వాళ్లు చాలా కోపంగా ఉన్నారు. రఫ్ఫాడించడానికి సిద్ధంగా ఉన్నారు. నేను గట్టిగా పట్టుకుని కూర్చున్నాను కాబట్టే ఆగుతున్నారు. నేను లేనప్పుడు ఏం జరుగుతుందో చూసుకో" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తాము, తమ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మహిళలు కూడా జైలుకు వెళ్లారని జేసీ గుర్తుచేశారు. ఆ కక్షతోనే తన అనుచరులు రగిలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, తన శత్రుత్వం కేవలం కేతిరెడ్డి పెద్దారెడ్డితోనే తప్ప, వైసీపీ కార్యకర్తలతో కాదని ఆయన స్పష్టం చేశారు. "మాకు శత్రువు పెద్దారెడ్డి మాత్రమే, వైసీపీ కార్యకర్తలు కాదు. ఇప్పటివరకు మేం ఏ కార్యకర్తను ఏమీ అనలేదు. అందరిపైనా చట్ట ప్రకారమే ముందుకెళుతున్నాం," అని జేసీ వివరించారు. పెద్దారెడ్డి ఇంటి నిర్మాణంలో కూడా చట్టపరమైన లోపాలు ఉన్నాయని, అయినా తాము చట్టబద్ధంగానే వెళుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన పోరాటం వ్యక్తిగతమని, తాను, తన పిల్లలు ఈ శత్రుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రజలకు తాను ఏంటో తెలుసని, అందుకే తనను గెలిపించారని అన్నారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలతో తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## తెలంగాణలోని రైతు కూలీలకు భారీ శుభవార్త..
## ఎకౌంట్ లో రూ. 6,000 జమ..!

మొదటి పేజీ తరువాయి

మొత్తం 69.39 లక్షల మంది రైతులకు గాను రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది రేవంత్ సర్కార్. ఇటీవల 15 ఎకరాలకు పైబడిన రైతులకు కూడా నిధులు విడుదల చేయడంతో రైతు భరోసా నగదు పంపిణీ పూర్తయింది. ఇక తాజాగా తెలంగాణ ప్రభుత్వం "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు సాయం చేసే ప్రక్రియ మొదలు పెట్టింది. అలాగే కౌలు రైతులకు ఆర్థిక సాయాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు జూన్ 29న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. శాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించనున్నారు. రాష్ట్రంలోని భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ. 12,000 ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో పొందుపరిచిన విషయం తెలిసిందే. ఈ మేరకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద రైతు కూలీలకు జులై తొలి వారంలో నిధులను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12,000 రెండు విడతల్లో ఇస్తామని ఇదివరకే ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున అకౌంట్లలో జమచేసేందుకు కసరత్తు ప్రారంభించింది. "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి అర్హత పొందాలంటే కొన్ని పరిమితులు విధించింది రాష్ట్ర ప్రభుత్వం. లబ్దిదారుడు తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత నివాసి అయి ఉండాలి. భూమి లేని వ్యవసాయ కూలీ అయి ఉండాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు పని చేసినట్లు రికార్డు ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్ కార్డుతో లింక్ చేసి ఉండాలి. ఈ అర్హతలు ఉన్నవారు మాత్రమే ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందగలరని అధికారులు స్పష్టం చేశారు.

## ఏపీలో మూడురోజులు వర్షాలు..
## మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు..

మొదటి పేజీ తరువాయి

గడచిన 25 రోజుల్లో పెద్దగా వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి వాతావరణ శాఖ వర్షాలకు సంబంధించి శుభవార్త చెబుతుంది. రానున్న మూడు రోజులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఒకపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తాయని ఇప్పటికే చెప్పిన వాతావరణ శాఖ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో అల్పపీడనం ఏర్పడినట్లు, దీని కారణంగా కూడా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడు రోజులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు పడే నేపథ్యంలో సముద్రం అలజడిగా మారే ప్రమాదం ఉంటుందని, మత్స్యకారులు ఈరోజు వేటకు వెళ్లకూడదని విశాఖ హెచ్చరికల కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిస్తోంది. ఉత్తరబంగాళాఖాతం,ఆనుకునిఉన్న బంగ్లాదేశ్,పశ్చిమబెంగాల్ తీరప్రాంతాల్లో నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్న కారణంగా, దీని ప్రభావంతో శ్రీకాకుళం,విజయనగరం,మన్యం, అల్లూరి,విశాఖ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తారువర్షాలు,మిగతాజిల్లాల్లో చెదరమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది అని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మొత్తంగా మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పిన నేపథ్యంలో ఏపీలో ప్రజలు వర్షాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా రైతులు వర్షాల కోసం నిరీక్షిస్తున్నారు.

## మనం ఆ తప్పు చేయకూడదు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "151 సీట్లు గెలిచిన పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందంటే దానికి వారి అహంకారమే ప్రధాన కారణం. మనం ఆ తప్పు చేయకూడదు. అధికారంలో ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్నట్లే ప్రజలతో మమేకమవ్వాలి. వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో చారిత్రక విజయం వెనుక కార్యకర్తల అలుపెరగని శ్రమ ఉందని, కష్టపడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని నేతలకు సూచించారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని ఆదేశించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఇదే విధంగా ప్రతి హామీని పద్ధతి ప్రకారం నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కూడా లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జులై 5వ తేదీ నాటికి పార్టీ కమిటీల నియామకాలన్నీ పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేయడంతో పాటు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని నొక్కిచెప్పారు. పార్టీని నాలుగు దశాబ్దాలుగా ముందుకు నడిపిన సీనియర్ల అనుభవాన్ని, యువత ఉత్సాహాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. "ప్రపంచమంతా తిరిగినా మనం తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయం లాంటి పార్టీ కార్యాలయానికే. గత పాలనలో అలాంటి కార్యాలయంపై దాడి జరిగినా పట్టించుకోని దుస్థితి చూశాం" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును సీరియస్‌గా తీసుకుని విజయవంతం చేయాలని, ఎక్కడ కూర్చోవాలో నిర్ణయించేది ప్రజలేనని ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

## వాటర్ హీటర్ షాక్ కొట్టి యువకుడి మృతి




చింతూరు, **(నేటి శుభోదయ):** చింతూరు మండలం లోని వంకగూడెం గ్రామం లో ఆదివారం విషాదం చోటు చేసుకొంది. మడివి క్రిష్ణ (24) విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. వేడి నీళ్లు కాసేందుకు బకెట్లో ఉంచిన హీటర్ బయటకు తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతి చెందాడన్నారు. అతని తండ్రి చిన్న వయసులోనే మృతి చెందగా చేతికి అంది వచ్చిన కుమారుడు మృతి తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## చిలకలూరిపేట లో డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్ట్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం): చిలకలూరిపేట: బెంగుళూరు నుండి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు ఈరోజు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 25 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులు చల్లా గోపి (23), తండ్రి లేట్ కోటేశ్వరరావు, వడ్డెర కులం, చిరునామా డి. నం. 5-64-34, 2/19వ లైను, బ్రాడీపేట, గుంటూరు టౌన్ మరియు షేక్ ఫారుక్ (29), తండ్రి షాకీర్, ముస్లిం కులం, చిరునామా చెక్కల బజార్, సంగడిగుంట, గుంటూరు టౌన్ గా గుర్తించారు.నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం, వారిని రిమాండ్‌కు పంపినట్లు చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ



అమరావతి:నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): ఈసెట్ రిజల్ట్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయి. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్లకోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారు. గతనెల మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయకపోవడం, ఆ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం. అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి పై పీడీ యాక్ట్ అమలు

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం,**(నేటిశుభోదయ):** చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి ( 35)పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యాయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామినిపై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు తెలిపారు.

## బాపట్ల జిల్లా, లక్ష్మీపురంలో మత్స్యకారులు నిరసన..!



అమరావతి**(నేటి శుభోదయ):** ఇటు పోలీసులు, ఆటు మత్స్యకారుల మధ్య వాగ్దానం... సముద్రంకి మత్స్యకారులు వెళ్ళకుండా కొండరాళ్ళు వేయటంపై కూటమి నేతలపై ఆగ్రహం... గుంటూరు ఎమ్మెల్యే భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో ఇసుక, కాలువలు స్వాహా చేస్తున్నరాని మత్స్యకారుల ఆరోపణలు చేస్తున్నారు.

## తల్లాడ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దేవరపల్లి పట్టాభిరామ్



ఖమ్మం, తల్లాడ,**(నేటి శుభోదయ):** బిఆర్ ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి ని



వారి స్వగృహం నందు మర్యాదా పూర్వకంగా కలిసిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు డిపిఆర్ ట్రస్ట్ ఛైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ కలిశారు. అనంతరం వారితో కలిసి అన్నారుగూడెం గ్రామంలో తోట వారి ఓనీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో తల్లాడ బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జి వీఆర్ మనవడి అన్నప్రసన్న వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డే వీరమోహన్



రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, మండల పార్టీ కార్యదర్శి వెంకట్ లాల్, బిఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు సంగసాని శ్రీను, కోటిరెడ్డి, వజ్రాల రామీ రెడ్డి, చిన్నబ్బాయి, దేవరపల్లి కృష్ణ చైతన్య, కళ్యాణ్, కిషోర్, వేము కృష్ణ, సి హెచ్ కిరణ్, ఇర్ఫాన్, నాలాజల హరీష్, ఏపూరి హరీష్, బాలు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నెహ్రూ నగర్ లో గల 12వ లైన్ లో ఉన్నటువంటి పామర్తి వారి కళ్యాణ మండపంలో ఈ యొక్క గౌడ మహాజన సమావేశం ఏర్పాటు



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): నమస్కారం... ఈరోజు గుంటూరు నెహ్రు నగర్ లో గల 12వ లైన్ లో ఉన్నటువంటి పామర్తి వారి కళ్యాణ మండపంలో ఈ యొక్క గౌడ మహాజన సమావేశం ఏర్పాటు చేసిన మా సంఘం మన అందరికీ తెలిసిన విషయాలు అయినా ఈ భారత దేశ సామాజిక పరిస్థితులు ఆధారంగా ఏర్పడినటువంటి గీత కులము గా ఏర్పడియున్న మేము వ్యవహారిక పరిస్థితుల ప్రాంతంలో ప్రాతిపదిక ద్వారా మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో ఈ గీత కులమును గౌడ, శెట్టిబలిజ, ఈడిగా, శ్రీశైయన,యాత అనే వివిధ పేర్లతో ప్రాంతాలవారీగా ఈ యొక్క గీత కులమును పిలవడం మరియు



వ్యవహరించడం జరుగుతున్నది. మన అందరికీ తెలుసు ఒక సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే ముందుగా అతని యొక్క కుటుంబంతో ఈ ఆలోచన ప్రారంభమై సంఘము ఏర్పడిన ఈ సంఘములో సామాజిక సాంస్కృతిక, ఆర్థికంగా స్థిరపడుటకు అదేవిధంగా మన రాజ్య నిర్మాణంలో ఉన్నట్లు రాజకీయ వ్యవస్థలో కూడా మేము రాజకీయంగా కూడా ఎదగవలసి అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానిలో భాగంగా అనే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి గీత కులమైనటువంటి గౌడ,శెట్టిబలిజ, ఈడిగా,శ్రీశైయన,యాత కులములలో మేము అందరము కూడా ఈ యొక్క రాష్ట్రంలో ఒక తాటిపై ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఉద్దేశముతో ఈ సమావేశము ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పటికే మా కులము వివిధ సంఘాలుగా ఏర్పడి ఉన్నాయి. అయితే మా ఈ గీత కులము అన్నీ ఒక తాటిపైకి వచ్చేదానికీ మేము సాంస్కృతికంగా సామాజికంగా మరి అలాగే ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందడం కోసం మేము ఈ యొక్క రాష్ట్రంలో ఉన్న పరిపాలన వ్యవస్థగా ఉన్న గ్రామస్థాయి మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయి మరి అక్కడ నుండి జిల్లా స్థాయిలవారీగా ముందుకు కొన్ని కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ యొక్క జిల్లా కమిటీల నుండి రాష్ట్రస్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి రాష్ట్రస్థాయి గవర్నింగ్ బాడి అయిన రాష్ట్రస్థాయి ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ మరియు వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ ట్రెజరర్ తదితర



పదవులు మా ఈ సమస్త కు ఎన్నికలు జరుపుకునే విషయాలను పై చర్చించుకుని నిమిత్తం గుంటూరు నెహ్రూ నగర్ 12వ లైన్ పామర్తి కళ్యాణమండపంలో సమావేశం పెద్దలు చలపతి వెంకటేశ్వరరావు మరియు ఈడే. అశోక్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పడినది. ఈ సమావేశం ద్వారా పైన పేర్కొన్న పద్ధతిలో సంఘం నిర్మాణం చేసుకొనుటకు సంఘం నామకరణము బై లా నువ్వు రాసుకొనుట రిజిస్ట్రేషన్ గురించి చర్చించుకొనుట కొరకు ఈ సంఘ సమావేశ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో



పాల్గొన్నటువంటి పెద్దలు ఈడే అశోక్ కుమార్ గౌడ్ రిటైర్డ్ డీఎస్పి, చాలపాటి వెంకటేశ్వరరావు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్, తులసి రామ్ తిరుపతి, డి కుమారస్వామి చిత్తూరు, ఎల్ అప్పారావు రాష్ట్ర అధ్యక్షులు శ్రీసైన, జి బాబ్జి శెట్టిబలిజ, గోపాల్ ఈడిగ, పట్టా రాంబాబు కాకినాడ, ఎం శ్రీహరి రాణి ఎక్స్ ఎంపీపీ, చిట్టి బొమ్మల కిషోర్ తెనాలి, అంగటి రాము యాత,దాసరి ప్రసాద్ రావులపాలెం, రావుల.మని గుంటూరు, కాటూరి వంశీ గుంటూరు, పారిశ రంగనాథ్, దొంత సురేష్ గుంటూరు, అద్దంకి వేణుగోపాలరావు, రామకృష్ణ రావులపాలెం, రామ్ శంకర్ ఏలూరు డిస్టిక్, మరియు అనేక ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగినది

## చదువుల తల్లికి ఆర్థిక చేయూత

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత**




ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీట్ వచ్చింది.దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు



ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ ప్రతీ సంవత్సరం అయ్యే రూ 80,000 వేలను తాను కాలేజీ కి చెల్లిస్తాను అని మాట ఇచ్చారు. చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఆదివారం శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు. అర్థంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైరు హరినాథ్ బాబు అభినందించారు. ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్



కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యు తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని అనిల్ కుమార్,జావేద్, చేతన ఫౌండేషన్ ముత్తినేని సురేష్, సంగయ్య, శేషి రెడ్డి,నాగయ్య,అబ్దుల్, కృష్ణ, వెంకటేష్, వెంకటరమణ నవీన్, మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుంచి ఎప్ సెట్ 2025 కౌన్సిలింగ్ ప్రారంభం

ఖమ్మం,**(నేటి శుభోదయ):** తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ , ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎప్ సెట్ 2025) లో అర్హత సాధించిన అభ్యర్థులకు జూలై 1 నుంచి 8వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే ఆన్ లైన్ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీ,సమయానుసారంగా, సకాలంలో తమ కళాశాల ఆడిటోరియంలో జరిగే కౌన్సిలింగ్ కు హాజరు కావాలని సూచించారు.ఈ ప్రక్రియ తో పాటు 6వతేదీ నుంచి 10వరకు వెబ్ ఆప్షన్స్ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.

### కౌన్సిలింగ్ కు వెంట తెచ్చుకోవాల్సిన సర్టిఫికెట్స్

6వ తరగతి నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు,పదవతరగతి, ఇంటర్ మార్కుల జాబితా ,ఇంటర్ టీ.సి,ఆధార్ కార్డు క్యాస్ట్ సర్టిఫికెట్,ఇన్ కం సర్టిఫికెట్ 1-1-2025 నుండితీసుకున్నది., ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ 2025 (ఎకనమికల్లీ వీకర్ సెక్షన్స్ కుమాత్రమే),స్లాట్ బుకింగ్ ఫాం,,ఎప్ సెట్ ర్యాంకు కార్డు ,ఎప్ సెట్ హాల్ టికెట్ ,రెండు జిరాక్స్ సెట్లు సర్టిఫికెట్స్ వెంట తీసుకు రావాలని వెల్లడించారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేటలో జూన్ 5న జరిగిన నేషనల్ మెగా లోకాదాలత్ సందర్భంగా,13వ అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యశ్రీ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం




పల్నాడు జిల్లా నరసరావుపేటలో జూన్ 5న జరి?గిన నేషనల్ మెగా లోకాదాలత్ సందర్భంగా,13వ అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యశ్రీ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. పలు పాత కేసులు, పంచాయితీ మరియు పరిష్కారయోగ్యమైన వివాదాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలకు న్యాయ పరిష్కారాన్ని పొందేందుకు ప్రయత్నించారు. న్యాయ సేవాధికారి, పోలీసులు, న్యాయవాదులు, అధికారులు ఈ లోకాదాలత్‌లో భాగస్వామ్యం అయ్యారు. ఇది ప్రజలకు తక్కువ ఖర్చుతో త్వరిత న్యాయాన్ని అందించే ఒక ముఖ్యమైన ప్రయత్నంగా

## మనం మారగలం, మనమే మార్చగలం

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు




బోనకల్, ఖమ్మం ,**(నేటి శుభోదయ):** ప్రపంచంలో మార్పు కు మనిషే కారణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం చొప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ బోధించారు. సభకు బోయినపల్లి శ్రీజ, షేక్ సాజిదా, షేక్ సమీరా లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ మనం మారగలం మనమే మార్చగలం అని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఐదు ఏరియాల్లో అప్డేట్ కావాలని తెలిపారు. వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా, ప్రకృతి పరంగా మంచిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రపంచంలో అన్నింటికన్నా గొప్ప ఆశయం ప్రకృతిని, ప్రజలను కాపాడేందుకు ప్రయత్నం చేయడమేనన్నారు. ప్రకృతిని, పర్యావరణానికి హాని చేసే, ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెట్టే వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు సమైక్యంగా వీటిని ఎదుర్కోవాలన్నారు.



యువత రాజకీయాలను అవగాహన పెంచుకుని మంచి రాజకీయాలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కుటుంబ విలువలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో కుటుంబం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవాళి అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతుందున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 100 మంది పాల్గొన్నారు. బోయినపల్లి అంజయ్య, బోయినపల్లి సురేష్, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి అప్పారావు , కొండేటి ప్రవీణ్, కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల అజెయ్ కుమార్, తన్నీరు పుల్లారావు, నంజాల నిరంజన్ రావు, ఖమ్మం మైత్రి డెవలపర్స్ అధినేత శెట్టి శ్రీనివాస్, కుక్కల కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కందికొండ శ్రీనివాస్, బంధం శ్రీనివాసరావు, కనగాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా కు పటిష్ట చర్యలు

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ**

**స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ**



ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు. ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కమ్మజన సేవా సమితి అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు




వైరా, **(నేటి శుభోదయ):** వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మ జన సేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కమ్మ జనసేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు, ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్, మందా డపు మధుసూదన్ రావు, ఈ ఐదుగురు సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు, ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చింత నిప్పు రాంబాబు, జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్, కోశాధికా ఏనుగు హనుమంతు రావులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకున్నారు. గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా శ్రీ రామనేని రామస్వామి, చింతనిప్పు వెంకటయ్య, దామా వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నిర్వాహకులు కట్టా కృష్ణార్జున రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చింత నిప్పు రాంబాబు, చింతనిప్పు వెంకటయ్య, శ్రీరామ నేని రామస్వామి, రాంపూడి రోశయ్య, అడపా రామకోటయ్య, చింత నిప్పు మురళీధర్ రావు, వాసిరెడ్డి రమేష్, కమ్మ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా 320 ఈ మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా లగడపాటి ప్రభాకర్ రావు




వైరా,**(నేటి శుభోదయ):** వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎం జె ఎఫ్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావును జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ నియమితులయ్యారు. ఆదివారం నల్లగొండ లో జరిగిన ప్రిమిలరీ క్యాబినెట్ మీటింగ్ జిల్లా 320 ఈ గవర్నర్ ఎలెక్ట్ లయన్ పి ఎం జె ఎఫ్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తదనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా లగడపాటి ప్రభాకర్ రావు మరో ఇద్దరు సభ్యులతో నియమితులయ్యారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని క్లబ్బులను సమన్వయం పరుస్తూ క్లబ్బు సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టి విధంగా తద్వారా క్లబ్బుల సేవా కార్యక్రమాలను సమాజంలో ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా చేస్తానని క్లబ్బు లో అధ్యక్షులు చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని జిల్లా నాయకత్వంతో సమన్వయ పరుస్తూ వారి చేసిన సేవా కార్యక్రమాలను వివరిస్తూ సమన్వయ పరచడమే మార్కెటింగ్ అధ్యక్షులుగా ముఖ్య ఉద్దేశమని లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు. జిల్లా మార్కెటింగ్ సభ్యులుగా దేవరకొండ క్లబ్ కు చెందిన రాజేష్, దమ్మపేట క్లబ్ కు చెందిన దారా యుగేంద్రరావును నియమించినట్లు ప్రభాకర్ రావు తెలిపారు. వైరా లయన్స్ క్లబ్ నుండి జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు ను పలువురు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ చైర్మన్ చలువాది నగేష్(డి ) జోన్ చైర్మన్లు పెనుగొండ ఉపేందర్ రావు, ఉంద్రు వరలక్ష్మి, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, (డి ) జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, మాదినేని సునీత, గజ్జల కృష్ణమూర్తి, ఏడు నూతల బుచ్చి రామారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, సెక్రటరీ అబ్బుర్ రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, క్లబ్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, గద్దె నీరజ, మిట్టపల్లి సత్యంబాబు, షేక్ లాల, అహ్మద్, కన్యధారి హనుమాయమ్మ, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, రంగా సత్యనారాయణ, మాదినేని దుర్గాప్రసాద్, పుప్పాల అనంతరామయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, కొమిరిశెట్టి శ్రీధర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, పోలా శ్రీనివాసరావు, వై మోహన్ రెడ్డి, శీలం పిచ్చిరెడ్డి, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ నాగభూషణం, మిట్టపల్లి నాగేశ్వరరావు,( గోల్డ్) మిట్టపల్లి రాఘవరావు, వజ్జి నేపల్లి చక్రవర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.




# రోడ్లపై ఫుల్ విల్స్ టాక్టర్లు నడపవద్దు

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**ట్రాక్టర్ నిర్వాహకులు సహకరించాలి**

**వైరా సబ్ ఇన్స్పెక్టర్ పి రామారావు**



వైరా,**(నేటి శుభోదయ):** రోడ్లపై ఫుల్ హిల్స్ ట్రాక్టర్లు నడిపి రోడ్లను పాడు చేయొద్దని ట్రాక్టర్ల యజమానులు సహకరించాలి, ఫుల్ విల్స్ ట్రాక్టర్లు రోడ్లపై తిప్పడం వల్ల రోడ్లు పాడైపోతాయని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ముఖ్యంగా పాడై పోతాయని దీనిని ప్రతి ఒక్క ట్రాక్టర్ నిర్వాహకులు గమనించాలని వైరా ఎస్ ఐ పి రామారావు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఫుల్ విల్స్ ట్రాక్టర్లు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మన రోడ్లను మనమే కాపాడుకోవాలని వ్యవసాయ కాలం ప్రారంభమైన నేపథ్యంలో వరి నాట్లు సమయంలో ముఖ్యంగా ట్రాక్టర్ నిర్వాహకులు ఫుల్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రానివద్దని వ్యవసాయ భూములు ఉన్న వద్దకి ట్రాక్టర్లు తీసుకెళ్లి ఆ ప్రాంతంలోనే ఫుల్ వీల్స్ ఫిట్ చేసుకోని తొక్కించుకోవాలని ఆయన సూచించారు. పులివిల్స్ ట్రాక్టర్ల పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి జోగు, ఎమ్మెల్యే వివేకానంద తదితర ప్రముఖులతో కలిసి క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రారంభోత్సవం






హైదరాబాద్,**(నేటి శుభోదయ):** జల,థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి మెరుగైనదని, నాణ్యతతో కూడినదని,చాలా చౌకగా లభిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. సూర్య భగవంతుడు దీనిని ప్రపంచానికి ఉచితంగా ప్రసాదిస్తున్నారన్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి జోగు రామన్న, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కొంపల్లిలో ఆదివారం క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ కిలోవాట్లతో మొదలైన ఈ కంపెనీ మెగావాట్లకు చేరుకుందని,విదేశాలకు ఎగుమతులు కూడా చేస్తూ గిగావాట్లకు ఎదగాలని ఆకాంక్షించారు. దినదినాభివృద్ధి చెందుతూ ఈ సొంతంగా భవనం నిర్మించుకుని కార్యకలాపాలు సాగించాలని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణకు ఎంపీ వద్దిరాజు తన ఆశీస్సులు అందజేశారు.తమ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు సీ.విఠల్, రౌతు కనకయ్య,మరికల్ పోత సుధీర్ కుమార్ లకు సత్యనారాయణ, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజు,జోగు రామన్న, వివేకానంద,విఠల్,కనకయ్య, సుధీర్ కుమార్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయలు కొట్టారు, జ్యోతి ప్రజ్వలన చేశారు.అతిథులు రవిచంద్ర,రామన్న, వివేకానందలను సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు.



# ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్

**మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్**



ఇబ్రహీంపట్నం జూన్ 29 (నేటి శుభోదయ): మంచాలమండలం ఆరుట్ల గ్రామంలోసొసైటి బ్యాంక్ ఆవరణలో మంచాల వ్యవసాయ సహకార సంఘంవారిఆధ్వర్యంలో ప్రియతమా ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్.రెడ్డి. రంగారెడ్డి గారి సహకారంతో రైతులకోసం నిర్మిస్తున్నకూరగాయల మార్కెట్ పనులనుపాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన. మంచాల వ్యవసాయ.సహకార సంఘం చైర్మన్.వెదిరే.హన్మంత్ .రెడ్డిమంచాల మండలం పంచాయతీరాజ్.శాఖఅధికారులు డిఈ అబ్బాస్. ఏఈ. మల్లరెడ్డి. ఈసందర్భంగాచైర్మెన్. హన్మంత్.రెడ్డి.మాట్లాడుతూ ఆరుట్లగ్రామంలో రైతులకు ఇచ్చినమాట ప్రకారంకూరగాయాలమార్కెట్.నిర్మాణంపనులుశరవేగంగాజరుగుతున్నాయి.అన్నారురైతులు.కూరగాయలు.అమ్ముకోవటానికిఅన్నివసతులతో.రైతులకుఎలాంటిఇబ్బందులూలేకుండాషెడ్లుఏర్పాటుచేస్తున్నాంఅన్నారురాబోయే రోజుల్లోరైతులుపండించినకూరగాయలునగరానికివెళ్లిఅమ్ముకోకుండాఆరుట్ల.మార్కెట్లోనే.రైతులు.కొనుగోలు. చేసు.కునేలాప్రణాళికరూపొందిస్తాంఅనిఅన్నారుఆరుట్లకూరగాయలమార్కెట్.లోరైతులకుఎలాంటిఇబ్బందులు లేకుండావసతులుకల్పించి.ఆదర్శకూరగాయలమార్కెట్ గాపేరుపొందేలాతీర్చిదిద్దుతాంత్వరలోమార్కెట్. పనులు పూర్తి చేసి ప్రారంభిస్తాం అన్నారు కూరగాయాల మార్కెట్నిర్మాణానికిఅన్ని విధాలసహకరించిన. ప్రియతమ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్. రెడ్డిరంగారెడ్డిగారికి.ప్రత్యేక.ధన్యవాదాలుతెలిపారుఈకార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లు వింజమూరి రాంరెడ్డి జెనిగె వెంకటేష్ యాదవ్ ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

**డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ, ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఆదివారం మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో, తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది, ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని, పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని, వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు , మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్ వెంకట్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఆర్ నాగరాజు, ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు, ధనలక్ష్మి, ప్రభాకర్, సలీం, వెంకటేశ్వర్లు, మరియమ్మ, జానీ బేగం, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







# "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**టిడిపి శ్రేణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



ఏలూరు, **(నేటి శుభోదయ):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుటుంబ సాధికార సారథి నుంచి ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీ కోరారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఎంపీ సూచించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని "మై టీడీపీ యాప్"లో నమోదు చేయాలని ఎంపీ తెలిపారు. దీని వల్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల పనితీరు పార్టీకి తెలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. నెల రోజుల పాటు విధిగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగస్వాములు కావాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.







# రాంబల్ నాయక్ తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరం

**గిరిజన నేత రాంబల్ నాయక్ ను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎక్లాస్ ఖాన్ పేట పొడగుట్ట తండాకు చెందిన మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి గిరిజన నాయకులు రాంబల్ నాయక్ తండ్రి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని రాంబల్ నాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు, రాంబల్ నాయక్ తన తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. రాంబల్ నాయక్ తండ్రి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి హరీష్ రావు వెంట రాంబల్ నాయక్ ను పరామర్శించిన వారిలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎస్టీ ఎస్సీ కమిషన్ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రవి యాదవ్ లు ఉన్నారు.

# జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం పలికిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జూన్29(నేటి శుభోదయ): ఇందల్వాయి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఘన స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లా ఇంచార్జి సీతక్క,మంత్రి తుమ్మలకు కలిసి స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి తో పాటు ఏం సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, టిపిసిసి డెలిగేట్,నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్,నవీన్ గౌడ్,బాల్ రాజ్,రవి,సాయి రెడ్డి,కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,మాజీ ఐసి డిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నిజమాబాద్ లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బస్వా గార్డెన్స్ లో పసుపు రైతులతో జరిగే జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.నూతనంగా జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మొదటి సారి జిల్లాకు విచ్చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పుష్ప గుచ్చం అందించి ఆహ్వా నించారు.

# రెండు లారీలు ఢీ



వైరా,**(నేటి శుభోదయ):** వైరా మండలం సోమవరం గ్రామం సమీపంలో రెండు లారీలు ఢీకొని ముందున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ప్రధాన కాలువ లోకీ దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలు అయ్యాయి. దీంతో త్రుటిలో ప్రమాదం తప్పిందని ఊపిరిపీల్చుకున్నారు. రాజమండ్రి నుంచి జగ్గయ్యపేట వెళ్తున్న రెండు లారీలు సోమవరం గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయం రిజర్వాయర్ ప్రధాన కాలువ సమీపంలో ప్రమాదవశాత్తు ఒకదాని వెనుక మరో లారీ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు ముందున్న లారీ కాలువలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

## డిఎస్ సేవలు మరువలేనివి -మాజీ మేయర్ ధర్మపురి సంజయ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): ధర్మపురి శ్రీనివాస్(శీనన్న) నిజామాబాద్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణించి నేటికి సంవత్సర కాలం పూర్తయిన ఇంకా మన మధ్యలోనే ఉన్నారని ఆయన కుమారుడు మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు.ఆదివారం ధర్మపురి శ్రీనివాస్ మొదటి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అన్న సత్రం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మా నాన్నగారు లేని లోటు ఎవరు తీర్చలేరని,జిల్లాకు ఆయన చేసిన సేవలు జిల్లా ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన శారీరకంగా లేనప్పటికీ భౌతికంగా మన మధ్యనే ఉన్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని ధర్మపురి సంజయ్ అన్నారు.



## తోటి రెడ్డి రాజేందర్ రెడ్డికి మాతృవియోగం -తోటి రెడ్డి యాదమ్మ

### పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు-మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ 29 ( నేటి శుభోదయ): యాచారం మండల పి ఎ సి ఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి తల్లి తోటిరెడ్డి యాదమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



వారి కుటుంబ సభ్యులను పరామర్శించాడు తోటి రెడ్డి యాదమ్మ చనిపోవడం బాధాకరమన్నారు తన కొడుకును పార్టీ కోసం పెంచిన గొప్పతల్లి తమ కుటుంబ సభ్యుల మధ్య మన మధ్యన లేనందుకు చింతిస్తున్నామని అన్నారు కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్తూ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి రమేష్ గౌడ్ భాష బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## వీర్ల కిషోర్(ఉపాధ్యాయులు) పదవీ విరమణ అభినందన సభ



విస్సన్నపేట:నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట గ్రామనికి చెందిన ఉపాధ్యాయులు(బయాలజీ) వీర్ల కిషోర్ పదవీ విరమణ అభినందన కార్యక్రమాన్ని విస్సన్నపేట మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు, వీర్ల కిషోర్ ఉపాధ్యాయ వృత్తిలో 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పలుచోట్ల పని చేసి తాను పని చేసిన ప్రతి చోటా శక్తి వంచన లేకుండా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవటమే కాకుండా ఎందరో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత స్థాయిని అందించిన వ్యక్తిగా పలువురి ప్రశంసలు అందుకున్నారు,సుదీర్ఘ కాలంగా తమ సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకొని అందరి మన్ననలు పొందటం జరిగింది,ఉన్నతమైన విలువలు క్రమ శిక్షణలో వారి వద్ద విద్యను అభ్యసించిన వారు ఉన్నత శిఖరాలను అందుకొని ప్రయోజకులైనారు, నేడు పదవి విరమణ కార్యక్రమాన్ని చేయుచున్న సందర్భంగా వీర్ల కిషోర్ దంపతుల పదవి



విరమణ అనంతరం వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారిని అభినందించడానికి అశేష జన సమూహంగా తనతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,వివిధ మండలాల యంఈఓ లు,తాను చివరిగా పనిచేసిన విస్సన్నపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులైన కళాశాలల ప్రముఖులు,వివిధ ఆత్మీయ ప్రముఖులు,స్నేహితులు,బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి వీర్ల వారితో ఉన్న అనుబంధాలను ప్రస్తావిస్తూ పూల బోకెలను అందించి శాలువాలతో సత్కరించి బహుమతులను అందించి అభినందిస్తూ...ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరుకుంటూ..అభినందనల సందో హంగా ఆ ప్రాంగణం నిండిపోయింది. ఈ కార్యక్రమానికి తిరువూరు మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాసు,సుధారాణి దంపతులు విస్సన్నపేట మండలం ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి,ఎంపీడీవో చిన్న రాట్నాలు,సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్ళు భారీ సంఖ్యలో పాల్గొని పదవి విరమణ అభినందన సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా,కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎంపీ అరవింద్,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు.అక్కడి నుండి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని,పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,పసుపు బోర్డు అధికారులు,రైతులు పాల్గొన్నారు.కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## విద్య, వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలి

### బి.రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / భద్రాచలం, జూన్ 29, (నేటి శుభోదయ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించ కుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణ్యంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళ అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం

**సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ రజతోత్సవ వేడుకలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థల. స్ట్రక్చర్ ప్లాన్ల పరిశీలనకు పాలక మండలితో ప్రత్యేకంగా సమావేశమవుతానని వెల్లడించిన ఎమ్మెల్యే.**

**చిన్న కాలనీ అయినా పరస్పర పొదుపులో ధీటు మార్కండేయనగర్ వాసులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి..**

**ఫంక్షన్ హాల్ నిర్మిస్తే సహకారం, ఆర్థిక చేయుతనందిస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్.**



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** ప్రతినిధి మార్కండేయనగర్ లోని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ పాలక మండలి సంకల్పించిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి



తనవంతు పూర్తి సహకారం అందిస్తానని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.. పాలక మండలి సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై నిర్మాణ స్థలం, స్ట్రక్చర్ ప్లాన్ను త్వరలోనే సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు. ఆదివారం శివరాపల్లి ప్రజా భవన్లో సత్యసాయి పొందుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం రజతోత్సవ మహా సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా 25 ఏళ్ల క్రితం స్థాపించిన సత్యసాయి పొదుపు సంఘం నెలకు రూ.30 పొదుపుతో ప్రారంభమై 664 మంది సభ్యులకు సేవలందిస్తు ఐదు కోట్ల టర్నోవర్తో అభివృద్ధి పథంలో కొనసాగడం సంతోషకరంగా ఉందన్నారు. ఈసందర్భంగా సంఘ వ్యవస్థాపక కార్యదర్శి, సలహాదారుడు గద్దె యాదగిరి, సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, గద్దె క్రిష్ణ, పగిడిమర్రి వాను, సంఘం ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోటపవన్ కుమార్, పాలక మండలి సభ్యులు కంది అశోక్, కైరంకొండ శంకర్, విడెం రమేష్, శిరందాను నరేందర్, గంజి నరేష్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భాను చందర్ తదితరులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. చిన్న కాలనీ అయినా పరస్పరం పొదుపులో ధీటు మార్కండేయనగర్ వాసులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మార్కండేయనగర్ కాలనీ చిన్నదే అయినప్పటికీ సత్యసాయి పొదుపు సంఘం అభివృద్ధిలో ధీటుగా కొనసాగుతుండడం పాలక మండలి సభ్యుల కృషి, సంఘ సభ్యులు అందిస్తున్న సహకారానికి నిదర్శనమని మైలార్దేవ్పల్లి కార్పొటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా భవన్లో జరిగిన సత్యసాయి పొదుపు సంఘం 25వ వార్షిక మహా సభలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తన సహకారంతో పాటు ఆర్థిక చేయుతనందిస్తానని



ప్రకటించారు. అనంతరం సంఘం చార్టెట్ అకౌంటెంట్ వేదవ్యాస్, ఆడిటర్ జయసింహారెడ్డి, ఇంటర్నల్ ఆడిటర్ వెంకటేష్, మేనేజర్ బొల్ల లక్ష్మీ నారాయణ, అకౌంటెంట్లు శ్రీరామ్ రాజు, మార్కండేయ, జూనియర్ అకౌంటెంట్ వినోధ్ తోపాటు దివంగత సంఘ వ్యవస్థాపక పాలకవర్గ సేవల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో



వినాయక పొదుపు సంఘం అధ్యక్షుడు ,మాజీ కౌన్సిలర్ పెంచే లక్ష్మీనారాయణ, లక్ష్మీ పొదుపు సంఘం అధ్యక్షుడు డి. రమేష్ ముదిరాజ్, మార్కండేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేష్ ముఖ్య సలహాదారుడు పెగడ సూర్య కిరణ్, పార్థసారథి పొదుపు సంఘం అధ్యక్షుడు సోమయ్య, శ్రీ అయ్యప్ప పొదుపు సంఘం అధ్యక్షులు సంకూరి జయప్రకాష్, శివ మార్కండేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గోశిక నరసింహ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి పొదుపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం శ్రీనివాస్, అంకం గోపాల్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:జూన్29(నేటి శుభోదయ): కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో వామపక్ష నేతలు సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య,ఇఫ్ట్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివ కుమార్ లను నిన్న రాత్రి నుండి హౌస్ అరెస్ట్ చేసి ఎటు వెళ్లకుండా నిర్బంధం విధించారు.మళ్ళీ ఈ రోజు ఉదయమే 4వ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు.అమిత్ షా సభ అయ్యేంతవరకు పోలీస్ ల అదుపులో ఉండాలనటం మానవ హక్కులను ఉల్లంఘించడం అవుతుంది అని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. మోడీ,అమిత్ షా లకు ప్రజా ఉద్యమ కారులంటేఅంతభయం ఎందుకు అని ప్రశ్నించారు. పసుపు బోర్డును ఇప్పటికే ప్రారంభించినప్పటి మళ్ళీ మళ్ళీ ప్రారంభించడం అంటే రాజకీయ లబ్ది పై ఉన్న ఆరాటం తప్ప బోర్డు రైతులకు ఏవిధంగా ఉపయోగం, పసుపు పండించిన దానికి గిట్టుబాటు ధర,మద్దతు ధరలు ఏవిధంగా ఉండాలి అనే విదివిధానాలు నేటికి రూపొందించ లేదని విమర్శించారు.రైతు పెట్టుబడి ఖర్చుల లెక్కింపు,పసుపులో నూతన వంగడాల ఆవిష్కరణలు,కనీస మద్దతు ధరలు(ఎం ఎస్ పి)రైతుకు అందేలా చూడాలని ఆవైపున కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల (ఎం ఎస్ పి) చట్టం తీసుకువస్తాం అని ఢిల్లీ రైతాంగం ఉద్యమం సందర్భంగా దేశ ప్రధాని మీడియా ముఖంగా హామీ ఇచ్చిన నేటికి దాన్ని తీసుకురాక పోగా,కార్పోరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగం అప్పజెప్పడానికి ఇంకా కుట్రలు చేస్తూనే ఉన్నారని దుయ్య బట్టరు.దేశ ప్రజల సహజ సంపద కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం ఆపరేషన్ కాగార్ పేరుతో అమాయకులైన ఆదివాసీ మహిళలను చంపుతున్నారని అన్నారు.అడవిని అంటిపెట్టుకుని వ్యవసాయం చేస్తున్న రైతులను అక్కడి నుండి ఖాళీ చేయడానికి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పండిస్తున్న పంటలకు పెట్టుబడి పెట్టిన ఖర్చులు కూడా దక్కే పరిస్థితులు లేవన్నారు.అందుకే కనీస మద్దతు ధరల చట్టం చేయమని కోరుతున్నమని అన్నారు.

## జంగయ్య మృతి బాధాకరం

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మర్రి నిరంజన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం జూన్ 29 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కప్పాడు గ్రామం నిరంజన్ రెడ్డి ఆత్మీయుడు రాజశేఖర్ తండ్రి జంగిలి జంగయ్య (మేస్త్రి) 25/06/2025 రోజున మరణించారు, అందుబాటులో లేనందున ఈరోజు విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ లిమర్రి నిరంజన్ రెడ్డి కప్పాడు గ్రామానికి విచ్చేసి రాజశేఖర్ ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.**

## నిజామాబాద్ లో వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా, అత్యాధునిక వైద్య విధానంతో నిజామాబాదు లో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యం సుమన్ గౌడ్,వివేకానంద రెడ్డి,అసద్ ఖాన్,నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ముందర ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్



పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, మైన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,నగర శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్,నూడ చైర్మన్ కేశ వేణు,కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి,హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.కార్డియాలజీ, న్యూరాలజీ,గైనాలజీ,ఈఎన్ టీ,పల్మనాలజీ,క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు,హాస్పిటల్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" సేవలు హర్షణీయం

### ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవకార్యం

### ప్రమాద బాధిత కుటుంబానికి రూ.30 వేలు అందజేత

ఖమ్మం ,**(నేటి శుభోదయ):** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ కార్యమని అవామే హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హఫీజ్ మహమ్మద్ జవ్వాద్ అభిప్రాయపడ్డారు. అలా సేవ చేసే వారినే దేవుడు కరుణిస్తాడని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ"ఆర్థిక సహాయం ప్రకటించడం హర్షణీయమన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెంలో ఇటివల



రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన షేక్ రెహ్మతుల్లా కుటుంబానికి "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" తరపున రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ యువకుడు చికిత్స పొందుతున్న కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లిన సంఘం ప్రతినిధులు హఫీజ్ మహమ్మద్ జవ్వాద్ చేతుల మీదుగా నగదును అతని తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాద్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఆపదలో ఉన్న వ్యక్తులకు ఆపన్నహస్తం అందించి అక్కున చేర్చుకుంటున్న "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆపదలో ఉన్న మనిషికి చేతనైన సహాయం చేయడమే దైవ కార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి, కార్యదర్శి షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేయాలి

### కేంద్ర మంత్రి అమిత్ షా కు వినతిపత్రం అందజేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలో ఉన్న సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ ని పునరుద్ధరణ చేయాలనీ కేంద్ర హెూం శాఖ,సహకార మంత్రి, గృహ మంత్రి అమిత్ షా కు వినతి పత్రం అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ మాత్రమే సహకార చక్కెర కర్మాగారం అని ఈ రకమైన నోటీసుకు తీసుకురావాలని కోరుకుంటున్నాను.ఈ కర్మాగారం 1958 లో స్థాపించబడింది.1962 నుండి పనిచేయడం ప్రారంభించి,126 గ్రామాల నుండి 23,216 మంది వాటాదారులను కలిగి ఉందని తెలిపారు.ఈ కర్మాగారం 2005 నుండి కార్యకలాపాలను ఆపివేసిందని,ఈ కర్మాగారం నిజామాబాద్ జిల్లాలోని సారంగపూర్ వద్ద 92.12 ఎకరాల భూమిలో ఉందని విద్యుత్ శక్తి,నీరు,రహదారి, రైలు కనెక్టివిటీ వంటి అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉందని అమిత్ షా కు వివరించడం జరిగింది. ఈ కర్మాగారం 1,250 టిసిడి సామర్థ్యాన్ని కలిగి ఉందని, దాని పూర్తి సామర్థ్యాన్ని తీర్చడానికి,దీనికి 1,62,500 మీటర్లు అవసరం వీటిని మనం 5,000 ఎకరాల చెరకు పొలాల నుండి పొందవచ్చని తెలిపారు.ఫ్యాక్టరీ జోన్లో సగటు దిగుబడి ఎకరానికి 35 ఎంటి.(ఎం టి) ప్రస్తుతం,ఫ్యాక్టరీ జోన్లో చెరకు ప్రాంతం 200 ఎకరాలు సాగుదారులు గాయత్రీ షుగర్స్ లిమిటెడ్, కామారెడ్డి యూనిట్ కు చెరకు సరఫరా చేస్తున్నారని చెప్పారు.ఇది సుమారు 90 కి.మీ.దూరంలో ఉందని, రైతులపై రవాణా భారం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.కో అపరేటివ్ సహకార పరిశ్రమలను పునరుద్ధరించడానికి కేంద్ర భారత ప్రభుత్వం 3,000 కోట్ల రూపాయలను ప్రకటించినందున,ఫ్యాక్టరీ జోన్ ప్రాంతంలో 5,000 ఎకరాల వరకు చెరకును పెంచడానికి రైతులు సిద్ధంగా ఉన్నందున, ఎన్‌సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీని పునరుద్ధరించవచ్చని, నీటిపారుదల,చెరుకు హార్వెస్టర్‌లను రైతులకు మంజూరు చేయాలని,చెరకు ప్రాంతాన్ని,దిగుబడిని మెరుగుపరచడానికి ప్రతిపాదించాలని కోరారు.ఫ్యాక్టరీ ప్రాంగణంలో సహ-తరం ప్లాంట్, డిస్టిలరీలను కూడా స్థాపించవచ్చని అమిత్ షా కు తెలిపారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన సారంగపూర్ నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ యొక్క పునరుజ్జీవనం కోసం పై ప్రతిపాదనన నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రికి తెలిపారు.

## సరిలేరు నీకెవ్వారు!...

**గిరిజన గ్రామాలకు 72,000/వేల రూపాయల విలువైన 4 బోరింగ్ సెట్లు అందజేత....**




వి.ఆర్.పురం,జూన్29(నేటి శుభోదయప్రతినిధి): చింతూరు మండలంలోనిఅల్లిగూడెం,పావురా లంక,డిజగ్గారం!మూడు గ్రామాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా త్రాగునీటి రిగ్గు వేయించి అనంతరం 72,000/ వేల రూపాయలవిలువగల నాలుగు బోరింగ్ హ్యాండిల్ సేట్లను ఆదివారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్వారాగ్రామస్తులకు అందజేయడంజరిగింది. మారుమూల గిరిజనప్రాంతాల్లోమంచినీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో గ్రామస్తులు జమాల్ ఖాన్,ను త్రాగునీటి సౌకర్యం కల్పించాలని విన్నవించగా!ఆయన దానికి వెంటనేస్పందించి అల్లిగూడెంలో 2,దొంగల జగ్గారం,1 పావురాళ్ళంక1 మొత్తంనాలుగు బోర్లనువేయించడంజరిగింది.అనంతరం నాలుగుబోర్లకు సంబంధించి 72,000/ వేలరూపాయల విలువగల హ్యాండిల్ సేట్లను అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు సోడి వెంకయ్య.శర్యం చిట్టిబాబు,కుంజ రఘువరన్,కురా దంపతులు భద్రయ్య,ట్రస్ట్ సభ్యులు పీ సాల్మన్ రాజు,జాన్ ప్రకాష్,ఎస్కే షాజహాన్,అబ్దుల్వహీద్ పాల్గొన్నారు.

## సోసైటీ అధ్యక్షులుగా గోంధి చంద్రయ్యకు పట్టాభిషేకం...



వి.ఆర్.పురం,జూన్29(నేటిశుభోదయప్రతినిధి): వరరామ చంద్రాపురం సోసైటీ అధ్యక్షులుగా గోంధి చంద్రయ్యను,పేరునుఅధిష్టానం ప్రకటించింది.వివరాల్లోకి వెళ్తే!గోంధిచంద్రయ్యను,గతంలోతెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గాఉన్నారు.గోంధి చంద్రయ్యను, నియమించడంపట్ల ఏజెన్సీప్రాంతంలో హర్షంవ్యక్తం చేస్తున్నారు.గోంధి చంద్రయ్య సుమారు 25 సంత్సరాలుగా తెలుగుదేశంపార్టీకి విధేయుడుగా! ఉంటూ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి అండగానిలబడ్డాడు.విలీన మండలాల్లో మాస్ లీడర్ గామంచి గుర్తింపు తెచ్చుకున్నగోంధిచంద్రయ్యను, ఏజెన్సీ గిరిజనగ్రామాల్లో తెలియనివారులేరు.విలీన మండలాల్లో అందరికీ సుపరిచితుడే,ఆయనకు సోసైటీ అధ్యక్షులుగా నియమించడం పట్ల రైతులు,పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు, శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు చేయూత ప్రతిఒక్కరి బాధ్యత.....

### రాచకొండ ఏసీపీ చటారి అంజయ్య




చేవేళ్ల **(నేటి శుభోదయ):** బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఆర్థిక స్తోమత లేనందువలన చదువులకు దూరం అవుతున్నారని విద్యార్థులకు చేయూత ప్రతి బాధ్యతాన్ని రాచకొండ ఏసీపీ అంజయ్య అన్నారు శనివారం నాడు చేవెళ్ల మండల పరిధిలో కౌకుంట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. పేద విద్యార్థుల చదువులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. చదువే అన్నిటికి మూలం చదువుతోనే మనకు గౌరవం తెలియజేసారు చిన్న స్థాయి నుండే మనం ఒక లక్ష్యం పెట్టుకొని దానికోసం సాధన చేయాలనీ తెలియజేశారు 10 వ తరగతి వరకు విద్యార్థులను సెల్ ఫోన్ కి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు, సెల్ ఫోన్ నుండి అనేక క్రైమ్ లు జరుగుతున్నాయని తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మయ్య, మధుసూదన్, ఉపాధ్యాయులు, మాజీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ సారా శివకుమార్ జీ. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు. నారేగూడెం మొగులయ్య, సెక్రటరి కృష్ణ, సంఘ సభ్యులు మహేష్, రమేష్, ప్రశాంత్, సారా కరణ్ జీ, శ్రీకాంత్, కరుణాకర్, రవి,బొజ్జ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడి నీచమైన చర్య

### ప్రజా సంఘాల విమర్శ



మంథని, జూన్-29 (నేటి శుభోదయ): హైదరాబాద్ నడి ఒడ్డున మహా న్యూస్ కార్యాలయం పై టిఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ..... టిఆర్ఎస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రసారం చేసినందుకు మరియు వాస్తవ విషయాలను ప్రజలకు తెలియపరచినందుకు కొందరు టిఆర్ఎస్ గుండాలు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి సిబ్బంది పైన మహిళా జర్నలిస్టుల పైన దాడి చేసి కారులను, కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగిందని ఇది అత్యంత హేయమైన పిరికిపంద చర్య అని అన్నారు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని రాజ్యాంగానికి నాలుగవ మూల స్తంభంగా ఉన్న మీడియా గొంతు నొక్కడం నీచమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడంలో విఫలం చెందిందని విమర్శించారు. జర్నలిస్టులకు రక్షణ చట్టాలు తీసుకురావాలని దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎల్పుల సురేష్, పేరుక సుమన్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం

- పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా
- అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తామని వెల్లడి
- పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్
- హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29 (నేటి శుభోదయ): తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు.నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ధనసరి అనసూయ సీతక్క,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని,ఇతర ఉన్నతాధికారులు,కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ,పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు.ఆహార పదార్థాలలోనే కాకుండా,శుభ కార్యాలలో,ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని,ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు.పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ,దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్,నిర్మల్, జగిత్యాల్,కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు.అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్,ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని,దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు.2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు.అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్,ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

### పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు.జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని,పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు,ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ,సరికొత్త పరిశోధనలు,మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు.పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ,నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ ప్లాట్స్ ఎంపిక పై కసరత్తు : ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాజీవ్ స్వగృహ ప్లాట్స్ ఎంపిక పై కసరత్తు మొదలు పెట్టనున్నట్లు టిజీవో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టిజిఓ భవనం నందు జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్, కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్




ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో సొసైటీ కి చెందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలిపోయిన పనినీ ఏ విధంగా చేయాలి, హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది. అదే విధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 ఎస్ ఎఫ్ టి తో 2008 ఫ్లాట్స్, 1450 ఎస్ ఎఫ్ టి తో 288 ఫ్లాట్స్ ఉన్నాయి. ఇప్పటి వరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగింది. తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్





చేయవలెను అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారు. 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమౌంటు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఆ తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుంది అని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు, టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్, డైరెక్టర్స్ మహేష్ బాబు, సుధారాణి, డాక్టర్ సంజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గంగవరపు బాలకృష్ణ, జెడ్ జయపాల్ లను ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.

## కమ్యూనిజానికి అంతం లేదు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ఇల్లందు ప్రతినిధి, జూన్ 29, (నేటి శుభోదయ): ఇల్లందు పట్టణ కేంద్రం లో 24 వ వార్డు కమ్యూనిటీ హాల్ నందు కామ్రేడ్ ఏపూరి బ్రహ్మం మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన సిపిఐ పట్టణ 18వ మహాసభ లో ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారులి పాల్గొని మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీకి కమ్యూనిజానికి అంతం లేదని, బూర్జువ పార్టీల తో విసుకు చెందిన ప్రజలు నేడు కమ్యూనిస్టు పార్టీలవైపు వేల మంది తరలి వస్తున్నారని వారికి నాయకత్వం వహించి సరైన మార్గంలో మనం నడిపిస్తే కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని, సమాజంలో ప్రజల వైపు నిలబడి ప్రశ్నించే నాయకులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ క్యాడర్ను ముందుగానే సిద్ధం చేసుకుని ఎన్నికల సంగ్రామంలో ప్రజల వంతు నిలబడి మాట్లాడేందుకు మన నాయకుల్ని మనం గెలిపించుకోవాలని, ఈ ఇల్లందు ప్రాంతంలో క్రియాశీలక రాజకీయాల వైపు అడుగులు వేయాలని ప్రజా సమస్యలే ఎజెండాగా మార్చుకొని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, విద్యార్థి, యువజన




నాయకత్వాలను పెంచుకోవాలని, వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మళ్లీ పూర్వ వైభవం పోసుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వందేళ్ళ వేడుకల్లో భాగంగా ఈ ప్రాంతంలో కూడా ఓ మంచి కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిరియాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, అసిస్టెంట్ సెక్రటరీ దాసరి రాజారాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ రవీందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సదానందం, సహాయ కార్యదర్శి బొల్లి కొమరయ్య, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి కనక తార, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్, శాఖ కార్యదర్శులు, హమాలి సంఘం కార్మికులు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కాటా వర్కర్, సివిల్ వర్కర్స్,ఆటో వర్కర్స్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్, విద్యార్థి, యువజన, సంఘం నాయకులు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఎస్సీ అండ్ బీసీ హాస్టల్స్ కి
# పక్కా భవనాలు నిర్మించాలి
### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డిమాండ్



మంథని, జూన్-29 (నేటి శుభోదయ): మంథని కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆదివారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, హాస్టల్ లు అన్ని కూడా అద్దె భవనాల్లో కనీస సౌకర్యాలు లేక కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లకు పక్కాభవనాల నిర్మించకుండా కేవలం కాంట్రాక్టుల మీదనే దృష్టి సారిస్తుందని విమర్శించారు. విద్యార్థులు భావితరాల భవిష్యత్తు అని చెప్పుకునే ఈ ప్రభుత్వాలు మరి విద్యార్థుల పట్ల చిన్నచూపు చూడ్డం చాలా దుర్మార్గమని అన్నారు మంథనిలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహానికి ఇప్పటికీ కూడా బోర్డు లేకపోవడంతో విద్యార్థులకు అసలు హాస్టల్ ఉందా లేదా అనే సందేహం కలుగుతుంది అన్నారు హాస్టల్ లో ఉండాల్సిన వార్డెన్ ఇంటికి పోవడం తో ఎవరు వచ్చినా కూడా అసలు హాస్టల్ బోర్డు లేకపోవడంతో విద్యార్థులు వెను తిరిగిపోయే పరిస్థితి నెలకొంది. అక్కడ ఉన్నటువంటి వార్డెన్ యొక్క తీరు అసలు హాస్టల్ ఉంచడమా లేక తీసివేయడమా అనే తీరుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. హాస్టల్ ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికీ కూడా హాస్టల్ బోర్డు పెట్టకపోవడంతో హాస్టల్ కు రావలసిన విద్యార్థినిలు రాలేకపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వార్డెన్ పై చర్యలు తీసుకొని వెంటనే హాస్టల్ కు బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## యర్రంరెడ్డి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లెబోయిన



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరగలదిన్నె సీనియర్ టిడిపి నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య యర్రం రెడ్డి నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జూన్29(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి, సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు.మాజీ మంత్రి డీఎస్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని బైపాస్ రోడ్డులో ఆయన తనయుడు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ రూ.44లక్షల వ్యయంతో 14అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయగా నిజామాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు, ఇంచార్జీ మంత్రి సీతక్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నగేశ్వరరావు,ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ,పైడి రాకేశ్ రెడ్డి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లే గంగారెడ్డి,నుడా చైర్మన్ కేశవేణు,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్ళిన మాస్ లైన్ నేతలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు డివి కృష్ణ 3వ,వర్ధంతి సభకు సిరికొండ మండలం నుండి పార్టీ నేతలు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)నిజామాబాద్ రూరల్,కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతు అమరుడు కామ్రేడ్ డివి కృష్ణ ఉద్యోగం వదిలిపెట్టి తన జీవితం విప్లవొద్యమానికి అంకితం చేసిన గొప్ప నేత అన్నారు. సిరికొండ,సిరిసిల్ల ఉధ్యమాలకు గుండెకాయలా పని చేసాడన్నారు.బలమైన ఉధ్యమాలను నిర్మించిన ఆణిముత్యం లాంటి కమ్యూనిస్ట్ నాయకుడాన్నారు. ఆయనను స్మరించుకోవడం అంటే విప్లవొద్యమాలను నిర్మించడమేనన్నారు.హైదరాబాద్ లో వర్ధంతి సభకు తరలి వెళ్లిన వారిలో పివోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి,సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ,జిల్లా నాయకులు ఆర్.రమేష్,వి.సత్తేవ్వ,ఏ.ప్రకాష్,డివిజన్ నాయకులు ఆర్.దామోదర్ తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహిస్తాం
### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, జూన్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ఈనెల 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స
## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూన్ 29,( నేటి శుభోదయ): భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్ - వికాసా తరంగిణి భద్రాచలం, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లైన్స్ క్లబ్ జటాయువు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యు ఎస్ ఎ వారి సహకారంతో ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్, పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి బృందంతో






ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను నియోజకవర్గ ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఉచితంగా వైద్య సేవలు అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం
### 2024/25 పదోవ తరగతి ఇంటర్మీడియట్ లో ఫలితాలు సాధించిన విద్యార్థులు
### 17వ వార్డులో విద్యార్థుల ఫలితాల హవా



ఇబ్రహీంపట్నం జూన్ 29 (నేటి శుభోదయ): ఇబ్రహింపట్నం మున్సిపాలిటీ 17వ వార్డు 2024-25వ విద్య సంవత్సర 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మడుపు శివ సాయి ఎస్ కె ఆర్ శుభాకాంక్షలు తెలుపుతు తనవంతు ప్రోత్సాహ సహకార కానుకలు అందజేశారు.వారి తల్లిదండ్రుల సమక్షంలో వారిని సన్మాస్తు అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చింతం రాజేందర్,కూతురు శ్రీకాంత్,ముదిగొండ జగన్,కర్నాటి రమేష్,ముత్యాల రాజు,మంకాల అశోక్,ముత్యాల మహేష్ సాగర్, మడుపు నాగరాజు,ముదిగొండ నవీన్,బసవపురం కార్తీక్,గుర్జని రాఘేందర్, బసవపురం భాను,ముత్యాల ప్రణీత్, మడుపు శివాజీ శ్రీకేష్,గరిగె మణికంఠ మంగళపల్లి శివ యాదవ్,చామల రితిక్,ముదిగొండ రాజేష్, బసవపురం చందు,ముదిగొండ భాను,ముసిర్గారి శివ,రోడ్డ అభి పాల్గొన్నారు. మడుపు శివ సాయి(ఎస్ కె ఆర్) బంటి యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఇబ్రహింపట్నం

## లక్కంపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన కొరకు
## కేంద్ర మంత్రి అమిత్ షాకు వినతి పత్రం అందజేసిన
### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జూన్29(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండలం లక్కంపల్లి గ్రామంలో ఉన్న 200 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్రం ఇంతకుముందు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ స్థాపనకు పూర్వపు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చేత కొనుగోలు చేయబడిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.ఇప్పుడు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రస్తుతం, చెప్పిన భూమి అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి అమిత్ షాకు తెలపడం జరిగింది.దీని వ్యూహాత్మక ప్రదేశం, అనుకూలత దృష్ట్యా,ఈ భూమిని ఏదైనా కాబోయే ఆహార ప్రాసెసింగ్ యూనిట్కు కేటాయింపు కోసం పరిగణించవచ్చని ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉంది.వరి మరియు పసుపు ఏదైనా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను స్థాపించడం ఈ ప్రాంతం యొక్క అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.వ్యవసాయ విలువ అదనంగా ఒక పూరకాన్ని అందిస్తుంది,ముఖ్యంగా స్థానిక యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. అంతేకాకుండా,అప్పటి ఆహార ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్,భారత ప్రభుత్వం అప్పటి మంత్రి. హర్సిమ్రత్ కౌర్ బాదల్,ఫుడ్ పార్కును 25 ఎకరాల పరిధిలో ప్రారంభిస్తుండగా స్మార్ట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ 2019 సంవత్సరంలో అదే ప్రదేశంలో నిజామాబాద్ జిల్లాలోని కాబోయే ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవసరమైన మద్దతు ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.అందువల్ల స్థానిక ఉపాధి మరియు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించే ఆసక్తితో, ఈ ప్రతిపాదనను దయతో పరిగణించమని మరియు ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల సెటప్ కోసం కేంద్ర మంత్రి ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కోరారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో
## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా





అవనిగడ్డ, జూన్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన డి. జి. పి. హరీష్ కుమార్ గుప్తాకు దేవస్థానం ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వాహణ అధికారిదాసరి శ్రీరామ వరప్రసాదరావు, వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ముందుగా హరీష్ కుమార్ గుప్తా నాగ పుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు దేవస్థానం ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు డి. జి. పి హరీష్ కుమార్ గుప్తాకు పట్టు



వస్త్రాలు తోపాటు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.డిజిపి తో పాటు జిల్లా ఎస్. పి. గంగాధరరావు, డిఎస్పీ, సి. ఐ. ఎస్. ఐ. లు ఉన్నారు.

# నిరుపయోగంగా చేతి పంపులు





ఏన్కూర్,(నేటి శుభోదయ): ఏన్కూరు మండల పరిధిలోని అరికాయలపాడు గ్రామానికి చెందిన చేతి పంపులు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. మంచినీటి సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అయినా ఎవరూ పట్టించుకోవట్లేదు అని గ్రామస్తులు పలువురు ఆరోపించారు. కనీసం ఈ చేతి పంపులనైన రిపేర్ చేయించి మంచినీటి సమస్యను తీర్చాలని కోరారు. అదేవిధంగా మా గ్రామంలో ఉన్న బీసీ కాలనీలో ఐదు చేతి పంపులు ఉన్నప్పటికీ ఏ ఒక్కటి ఉపయోగపడటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అరకొరగా వస్తున్నాయని ఆరోపించారు .వెంటనే మండల అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు.

## అంగరంగ వైభవంగా జరిగిన
## యర్రంరెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు
### టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు మరియు టిడిపి పట్టణ





మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలురు టిడిపి నాయకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఉగ్ర గెలుపుకు పామూరు మండలంలో అందరితో మమేకమై ఆయన చేసిన కృషి ఎనలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, తడికమళ్ళ సుబ్బారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు,పిడుగు శ్రీనివాసులు, షేక్



హాజీ గౌస్,స్వయంకృషి నాయిబ్ రసూల్, వాయినేని రాఘవ, షేక్ కాజా రహమతుల్లా, ఎన్ సాంబయ్య, బండ్ల నారాయణ, కొత్తూరి హరి గోపాల్, పెరుమాళ్ళ వంశీకృష్ణ, జి వి అరవింద రెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డికి రుణపడి ఉంటాం



నేలకొండపల్లి,(నేటి శుభోదయ): మోటాపురం-జీళ్లచెరువు రహదారి ని మంజూరు చేయించిన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రుణపడి ఉంటామని స్థానికులు పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం వద్ద జరుగుతున్న పనులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రతినిధులు మాట్లాడారు రూ.4.40 కోట్లతో నిధులు మంజూరు చేయించి పనులు శర వేగంగా చేయించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. లింక్ రోడ్డు వలన రైతుల కష్టాలు తీరాయని అన్నారు. ఈ ప్రాంత రైతులు, ప్రజలు మంత్రికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, చావా కృష్ణమూర్తి, రావెళ్ల కృష్ణారావు, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, బెల్లం కృష్ణమూర్తి, సాహిత్, నెహ్రూ, టీడీపీ నాయకులు భాగం మురళీ, చావా వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పిన బస్సు
### తృటిలో తప్పిన ప్రమాదం



మచిలీపట్నం, జూన్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా మొవ్వ మండలం నిడమోలులో తృటిలో పెను తప్పిన ప్రమాదం తప్పింది. హైదరాబాదు నుండి మచిలీపట్నం వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నిడమోలు వద్ద అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో బస్సు ముందు భాగం ధ్వంసం కాగా, కరెంటు స్తంభం విరిగినెలపై పడింది. ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంటున్నారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే బస్సు అదుపుతప్పినట్లు పోలీసు గుర్తించారు. కొద్దిసేపట్లో గమ్యస్థానానికి చేరుకుంటామనగా ప్రమాదం జరగడంతో పలువురు ప్రయాణికులు షాక్ కి గురయ్యారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# అందరికీ ఇచ్చారు అవకాశం....
# బీజేపీకి ఇవ్వండి అధికారం

రైతును రారాజు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం

పసుపు బోర్డు సాధించుకున్న ఇందూర్ రైతులు హీరోలు

ధర్మపురి అరవింద్ పసుపు అరవింద్ అయ్యారు

ఇందూరు రైతు మహాసమ్మేళన సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

బండి సంజయ్ పేరు ప్రస్తావించగానే చప్పట్లతో దద్దరిల్లిన సభ

ప్రజా స్పందనను ఆస్వాదిస్తూ సంజయ్ ప్రసంగాన్ని విన్న అమిత్ షా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): "తెలంగాణ ప్రజలారా.... మీరు అందరికీ ఇచ్చారు అవకాశం. ఈసారి బీజేపీకి ఇవ్వండి అధికారం" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు. నిజామాబాద్ లో ఈరోజు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి,కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎంపీలు ధర్మపురి అరవింద్,ఈటల రాజేందర్,ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య,అంజిరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణగుప్త, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ లేచి మాట్లాడేందుకు సిద్ధమవ్వగానే చప్పట్లతో సభ దద్దరిల్లింది. ప్రజా స్పందనను చూసిన అమిత్ షా నవ్వుతూ బండి సంజయ్ ప్రసంగాన్ని ఆలకించారు.బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... నిజామాబాద్ జిల్లా వాళ్లు గొప్పోళ్లు.మీరు కొట్లాడి సాధించుకున్నరు.మీరంతా లేచి అమిత్ షాకు ధన్యవాదాలు తెలపాలని కోరుతూ చప్పట్లు కొట్టండి(అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు). ఇందరూ రైతులు హీరోలు. మీరు చేసిన ఉద్యమాలు మామూలు కాదు.అరవింద్ ను అంతా పసుపు అరవింద్ అంటున్నారు. మాది రైతు ప్రభుత్వం.రైతును రాజును చేయాలనేది గత నినాదం.. కానీ రైతును రారాజు,మహారాజు చేయాలనేది మోదీ సర్కార్ నినాదం.తెలంగాణ ప్రజలారా... మీ అందరినీ ఒకటే కోరుతున్నా... అందరికీ ఇచ్చారు అవకాశం... బీజేపీకి ఇవ్వండి అధికారం.భారత్ మాతా కీ జై...

## నిజామాబాద్ లో వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా, అత్యాధునిక వైద్య విధానంతో నిజామాబాదు లో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యం సుమన్ గౌడ్,వివేకానంద రెడ్డి,అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ముందర ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, మైన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,నగర శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్,నూడ చైర్మన్ కేశ వేణు,కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి,హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.కార్డియాలజీ, న్యూరాలజీ,గైనాలజీ,ఈఎన్ టీ,పల్మనాలజీ,క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు,హాస్పిటల్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన యర్రంరెడ్డి నర్సారెడ్డి కి జన్మదిన వేడుకలు






నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆకుపాటి వెంకటేష్ మిత్రులు యర్రం రెడ్డి నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాప్ నేత పైలా దివాకర్ మృతి



విశాఖపట్నం, జూన్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నేత పైలా దివాకర్ ఆదివారం మధ్యాహ్నం విశాఖలో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. జాబ్ ఆవిర్భావం నుంచి పైలా దివాకర్ యూనియన్ లో యాక్టివ్ గా ఉన్నారు. విశాఖలో జరిగిన పలు కార్యక్రమాలకు ఆయనే సంధానకర్తగా వ్యవహరించారు. సీనియర్ పాత్రికేయుడుగా విశాఖ దర్శిని పత్రిక సంపాదకులుగా, పి ఆర్ ఓ గా సుపరిచితులైన దివాకర్ మరణం జాప్ కు తీరని లోటు. ఆయన మృతి పట్ల జాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి వీఎస్ఆర్ పున్నం రాజు ప్రధాన కార్యదర్శి ఎం యుగంధర్ రెడ్డి సంతాపం ప్రకటించారు.

# ఆల్ ఇండియా బంజారా సేవ సంఘము జిల్లా నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29 (నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ క్యాంప్ ఆఫీస్ లో నిజామాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ మండలంలోని గిరిజనులందరు నాకు ఎంతో అభిమానం అని అన్నారు. ప్రతి మండలంలోని తండావాసులు నాపై అభిమానంతో మెజారిటీ ఓట్లు వేసి





గెలిపించారాని అన్నారు. మీకు అవసరమైన బంజారా భవనాన్ని కట్టుకోవడానికి నిధులు,స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కేతావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు అమర్ సింగ్ తిలవత్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రు నాయక్ ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది. నూతన కమిటీ గా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా మూడ్ బాబు రామ్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా కొర్ర గంగాధర్ నాయక్,కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్,చందర్ నాయక్, కేతావత్ ప్రకాష్ నాయక్, మూడ్ తారాచంద్,మలవత్ రాములు నాయక్ జిల్లా కార్యదర్శిలు బాదావత్ బలరాం నాయక్,జరుపల భీమ్లా నాయక్,జాదవ్ గణేష్ నాయక్ జిల్లా సంయుక్త కార్యదర్శి బానోత్ జీవన్ మాలవత్ రమేష్ నాయక్, ధరం సోద్ మోహన్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అడ్వైజర్ సంగు నాయక్ సోషల్ మీడియా ఇంచార్జ్ కేతావత్ సురేష్ నాయక్ కమిటీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎంఎస్ చైర్మన్ తారాచంద్,మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి,మాజీ ఎంపీపీ యాదగిరి,జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్,చందర్ నాయక్,రవి నాయక్, మోజీరా నాయక్,రవి నాయక్,జీవన్ నాయక్, మోహన్ నాయక్,రూప్ సింగ్ మోహన్లాల్,బాలసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసమే బీజెపీ దైవ జపం

### మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి రావాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




నేలకొండపల్లి,(**నేటి శుభోదయ**): అధికారం కోసమే బీజెపీ రామ జపం, దైవ జపం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలం లోని మోటాపురం లో సీపీఐ మండల మహాసభనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేవుని మాటున ప్రజలను వంచిస్తూ మతం పేరుతో ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బీజెపి కి అధికార యావ తప్ప దేశ



భక్తి అసలే లేదని అన్నారు. దేశం కోసం బీజెపీ ఏం చేసిందో చెప్పాలని అన్నారు. 2002 వరకు జాతీయ జెండాను గౌరవించని బీజెపీ దేశం గురించి మాట్లాడం -ఆక్షేపనీయం అన్నారు. దేశం కోసం పేదల అభ్యున్నతి కోసం హక్కుల ˇ కోసం పోరాడింది కమ్యూనిసులేనని అన్నారు. త్యాగల చరిత్ర అన్నారు. దాశరి కెనం బీజ చేసింది. చెప్పాలని అన్నారు. 2002 వరకు జాతీయ జెండాను గౌరవించని బీజెపీ దేశం గురించి మాట్లాడం ఆక్షేపనీయం అన్నారు. దేశం కోసం పేదల అభ్యున్నతి కోసం హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని అన్నారు. త్యాగల చరిత్ర కమ్యూనిస్టుల స్వంతం అన్నారు. మోడీ రైతు, కార్మిక వ్యతిరేకి అని అన్నారు. కార్పోరేట్ల కోసమే మోడీ ప్రధాని గా పని చేస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో దేశం ఆర్థికంగా బలపడుతుందన్న ప్రచారం శుద్ధ తప్పు అన్నారు. దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. రాష్ట్రం ను పాలించే పాలకులు సంపద సృష్టికి కొత్త మార్గాలు అన్వేషించాలని సూచించారు. అధికారం కు ముందు ఇచ్చిన ప్రతీ హామీ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను హతమార్చటానికి అమిత్అ లాంటి వారు ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. ప్రశ్నించే వారు లేకుండా చేయాలని కేంద్రం యోచిస్తుందని అన్నారు. డిసెంబర్ 26 న ఖమ్మంలో సీపీఐ శత వసంతల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో చారిత్రిక సభ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో జాతీయ నాయకులు హేమంతరావు, కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జితేందర్రెడ్డి, కర్ణకుమార్, కర్నాటి భానుప్రసాద్, రామూర్తి, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తీయ శ్రీనివాసరావు, రాంకోటి, కాశిబోయిన అయోధ్య, మేకల పుల్లయ్య, మల్లెబోయిన ఉపేందర్, సీతారాములు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ మండల కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

సిపిఐ నేలకొండపల్లి మండల కార్యదర్శిగా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మారిశెట్టి వెంకటేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా భైరవునిపల్లి కి చెందిన మల్లేభోయిన ఉపేందర్, కొత్త కొత్తూరు కు చెందిన మాళోత్తు అయోధ్య ఎన్నికయ్యారు.

## కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

### హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల

### ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల




హైదరాబాద్, నిజామాబాద్, (**నేటి శుభోదయ**): నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇది వరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, ఆదివారం దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్ధతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థిరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించాలని, మార్క్ ఫెడ్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారానేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యుమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ,ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐసిఏఆర్, యుజిసి మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని, భౌగోళిక సూచిక (జిఐ ) ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్యడెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు. పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఎం జిఎన్ఆర్ఈజిఎస్ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు మరియు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.

### ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి

ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు. భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%రి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం, తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో, రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడు తున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# యర్రంరెడ్డి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డివి మనోహర్





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మాజీ సర్పంచ్, సురేష్ చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ యర్రం రెడ్డి నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంకణాల మౌనిక కి డాక్టరేట్ అవార్డు ప్రదానం

(ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెచ్ స్ఫూర్తి అకాడమి) ఉత్తమ సేవకురాలిగా







హైదరాబాద్,**(నేటి శుభోదయ):** హైదరబాదు సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో డాక్టరేఅవార్డును కంకణాల మౌనిక అందుకున్నారు. సమాజంలో ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రజలకు నిత్యం సేవ చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, తన ద్వారా సమాజానికి నీతి నిజాయితీగా ప్రజా సేవ చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నా కంకణాల మౌనిక ని గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ ప్రజాసేవకే అంకితమైన కంకణాల మౌనిక ని గుర్తించి గౌరవిస్తున్న స్ఫూర్తి సర్వీస్ సొసైటీ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుకి సహకరించిన చిట్యాల దయాకర్ ఎన్జీఓ సామాజిక వేత్త తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ దేవి లక్ష్మీ నర్సయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యర్రంరెడ్డి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళా నేతలు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు టిడిపి మహిళ నేతలు మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, జగదాభి రవణమ్మ యర్రం రెడ్డి నర్సారెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## యర్రంరెడ్డి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# టిడిపి యువ నేతలు పిడుగు, వాయినేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రం రెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు టిడిపి యువ నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ తదితరులు యర్రం రెడ్డి నర్సారెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రేక్షకులను అలరించిన సినీ సంగీత విభావరి

ఖమ్మం,**(నేటి శుభోదయ):** స్వర సుధా మ్యూజిక్ యూనిట్ ఖమ్మం వారి 33వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సంగీత విభవాని ప్రేక్షకులను ఎంతగానో అల్లరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సృజనహిత డాక్టర్ వనం కృష్ణవేణి, ప్రత్యేకంగా సన్మా గ్రహీత పూసలూరి శ్రీలత కి ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. నెల నెల వెన్నెల అధ్యక్షులు ఎస్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కే మాధవరావు, ఉపాధ్యక్షులుగా వి.వి రెడ్డి, కోశాధికారి పి.జే వినయ్ కుమార్, వేదిక పర్యవేక్షకులు పిన్నేల్లి యాదగిరి తదితరులున్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు కీర్తన బి ప్రియాంక, వి. రేవతి, జనార్ధన్, స్వప్న, రాయపోలు సుబ్రహ్మణ్యం ఆర్ మధు గానం చేసి ప్రేక్షకుల అలరించారు. పాల్గొన్న ప్రేక్షక దేవుళ్లకు ప్రజలందరూ అభినందనలు తెలియజేశారు.

# బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

**జిల్లాలో జరిగిన ఈ సమావేశానికి భద్రాచలం నుండి పలువురు ప్రముఖులు హాజరు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 29, (నేటి శుభోదయ): కొత్తగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులతో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేష్ తో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరయ్యారు బీసీ ఐక్యవేదిక భద్రాచలం నుండి బొల్లి శెట్టి రంగారావు, బండారి నాగేశ్వరావు, కోపనాతి శాంతారావు , అనుకోజు నరసింహ చారి , మేకల మల్లు యాదవ్,మల్లాడి చక్రి, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు



# గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో అంగన్వాడి స్థల వివాదం పరిష్కారం



విజయవాడ, జూన్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని అంగన్వాడి స్థల వివాదానికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కేవలం గంట వ్యవదిలో నే అధికారులు పరిష్కారించారు. బాపులపాడు మండలం పెరికిడు గ్రామంలో శనివారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యటించారు. కాకులపాడు ఛానల్ కు నీటిని విడుదల చేసేందుకు గ్రామంలోని చింతా సీతయ్య జూనియర్ కళాశాల మీదుగా ఏలూరు కాలవ వద్దకు వెళ్లారు. నీటి విడుదల అనంతరం తిరిగి వస్తుండగా కళాశాల పక్కనే ఉన్న అంగన్వాడి కార్యకర్తలు స్థల వివాదాన్ని యార్లగడ్డకు వివరించారు. అంగన్వాడి భవనంప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని స్థల వివాదం కారణంగా ప్రహరీగోడ నిర్మాణం ఆగి పోయిందని ఎమ్మెల్యేకి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు తక్షణం సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యను ఇంతవరకు తన దృష్టికి ఎందుకు తీసుకోరాలేదని అంగన్వాడీ సిబ్బందిని సున్నితంగా మందలించారు. ఎమ్మెల్యే ఆదేశాల మీదకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు గంట వ్యవధిలోనే భూమిని సర్వే చేసి అంగన్వాడీ స్థలానికి హద్దులు నిర్ణయించి మార్కింగ్ చేశారు. దీంతో ప్రహరీ గోడ నిర్మాణానికి మార్గం సుగుమంఅయ్యింది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య కేవలం గంట వ్యవధిలో పరిష్కారం కావడంతో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ యార్లగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని డ్రైనేజీ వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా వెంటనే గ్రామంలోని డ్రైనేజీలు అన్నీ శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువ రేవుని శుభ్రం చేసి మరమ్మత్తులు నిర్వహించాలని యార్లగడ్డ వెంకట్రావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఎమ్మెల్యే హెచ్చరించారు. గన్నవరం నియోజకవర్గంలో పనిచేసే అధికారులకు మాత్రమే స్థానం ఉంటుందని పనిచేయలేని వారు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు వేగిరెడ్డి పాపారావు, దయ్యాల రాజేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, భూపతి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి

## యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్




యాడికి జూన్ 29 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి నామకరణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన సిపిఐ యాడికి మండల 9వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా మండల కేంద్రంలోని



ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహం వద్ద నుండి డప్పు కళాకారులతో సిపిఐ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు ఎర్రజెండాలతో పాత పోలీస్ స్టేషన్, బుగ్గ రోడ్డు, భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెంగమ నాయుడు కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సిపిఐ సీనియర్ నాయకులు వేములపాడు మాజీ సర్పంచ్ వి కె ప్రదీప్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఇమామ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా సి. జాఫర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లౌకిక ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందని అన్నారు. టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు రాయల చెరువు, చెరువుకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే తాగునీరు, సాగునీరు తో మండల రైతులకు భూగర్భ జలాలు పెరిగి పాడి పంటలతో సస్యశ్యామలం అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన వాగ్దానాలు పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, నేతన్న లకు నేతన్న నేస్తం పథకం ద్వారా నిధులు విడుదల చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వీ.కే .ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యాడికి కాలువ, పెండేకల్లు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని, యాడికి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక



విద్యార్థినీ విద్యార్థులు అధిక ఫీజులు కట్టలేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని నిరుపేద బడుగు బలహీన వర్గాలు కార్మిక, ప్రజా పక్షన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ




సకాలంలో వర్షాలు కురవక రైతులు సరిగా పంటలు పండగ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు, సానుభూతిపరులు, పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీరాములు, తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బ్రదర్స్ బషీర్, అబ్దుల్ రజాక్, ఇస్మాయిల్, మహబూబ్ రబ్బాని, సర్దార్, ఫిరోజ్, సోహెల్ , పప్పూరు సిపిఐ మండల కార్యదర్శి పురుషోత్తం గుత్తి సిపిఐ మండల కార్యదర్శి రాము మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ పార్టీ ఓపికను పరీక్షించకండి :- లింగాల కమల్ రాజు

**మీడియా ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేని రాజకీయాలు చేస్తుంది**

**కేటీఆర్ పై వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు**

**మధిరలో షాడో ఎమ్మెల్యేలుగా కొందరు చలామణి అవుతున్నారు**

**బోనకల్ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



రాథోడ్, బోనకల్, **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో 420 పరిపాలన కొనసాగుతుంది అని,మీడియా ముసుగులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేస్తున్న తప్పుడు ఆరోపణలను మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఖండించారు.ఆదివారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అరాచక రాజకీయాలను సాధారణ జనజీవనంలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలు చేతగాక, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి తప్పుడు ప్రచారాలను సృష్టించి మీడియా ముసుగులో మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు చేస్తున్నారని కమల్ రాజు తీవ్ర విమర్శలు చేశారు. పత్రికా స్వేచ్ఛ పేరుతో తప్పుడు వార్తలు రాస్తాం అంటే తెలంగాణ సమాజం ఊరుకోదు అని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని దివాళా తీసే ప్రయత్నం చేస్తున్నారు అని లింగాల కమల్ రాజు అన్నారు.అదేవిధంగా మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క అనుచరుల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులను వాడుకొని మధిరలో రాజకీయం చేయాలని చూస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు అని కమల్ రాజు హెచ్చరించారు.కేసులతో బిఆర్ఎస్ నాయకులు భయపడట్లేదని లేనిపోని ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారని కమల్ రాజు మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో బోనకల్ మండల పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున, సీనియర్ నాయకులు బంధం శ్రీనివాస్ రావు,వేమూరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార ప్రసాద్,గద్దల వెంకటేశ్వర్లు,రవి,ఏడుకొండలు, రవి,కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

## నిరుపేద వైశ్యులం ఆదుకుంటాం

## జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు



వైరా, **(నేటి శుభోదయ):** వైరా ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆర్యవైశ్య మండల సభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సభా అధ్యక్షత నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు ఘనంగాసన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు అభినందించారు. ఈ సందర్భంగా పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యలు అందరు ఏక్యంగా ఉండి పోటీచేసి మన ఆర్యవైశ్యులుఏ పార్టీ నుండి పోటీ చేసిన పార్టీలకతీతంగా మన సభ్యుల గెలుపు కోసం కృషి చేయాలి అలాగే ఎవరైనా పేద ఆర్యవైశ్యులు ఉన్నట్లయితే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తమప్రసంగంలోతెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు ధారావెంకటకృష్ణ, మహిళా మండలాధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, ఆర్యవైశ్య సంఘం నాయుకులు వారి వెంకటేశ్వరరావు,మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు,వెంకట సుబ్బారావు, చక్రధరరావు, మిట్టపల్లి వెంకటరమణ,గజ్జల కృష్ణమూర్తి, సముద్రాల మురలీకృష్ణ, కొల్లా రాంబాబు, చల్లా వెంకటరమణ, జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, తెల్లాకుల సందీప్, విజయ్ కుమార్, యంద్రపూడి శివశంకర్, ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరి నాథ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు వెంకట సుజిత్ , కొమిరిశెట్టి శ్రీధర్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, నూకల అన్నపూర్ణ, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల రోజా, రాయల అన్నపూర్ణ, గజ్జల మాణిక్యమ్మ, వనమా మణి కుమారి, మిట్టపల్లి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు కార్యక్రమము సక్సెస్ ( విజయవంతం ) కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్29(నేటి శుభోదయ): ఆదివారం నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించినటువంటి కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా కార్యక్రమాన్ని సీనియర్ ఐఏఎస్ అధికారులు,భద్రతా విభాగం ఉన్నతాధికారులు,జిల్లా పాలన అధికారి( కలెక్టర్ ),అన్ని శాఖల అధికారులు మరియు వారి సిబ్బంది, రైతులు,అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బందోబస్తు విధులకు వివిధ జిల్లాల నుంచి వచ్చి సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు అనుక్షణం సహకరించినందుకు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య,ఐపీఎస్., తెలపడం జరిగింది.

## కోడిపందాల నిర్వాహకులను, పేకాట నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పామూరు ఎస్సై టి కిషోర్ బాబు





నేటి శుభోదయ(ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి )పామూరు): ఆదివారం పామూరు మండలం బుక్కాపురం, రావిగుంటపల్లి పరిసర ప్రాంతాలలో జరిగిన కోడి పందాలు, పేకాట నిర్వాహకులపై ఆకస్మిక దాడి చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పామూరు ఎస్సై టి కిషోర్ బాబు మరియు పోలీస్ సిబ్బంది.

## మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదు

### ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య




ఖమ్మం, **(నేటి శుభోదయ):** మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదని, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పేరిట వస్తున్న ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారవేత్తలకు 9346423925 నెంబర్ నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేసినట్లుగా ఫేక్ ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్స్ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని, ప్రజలు వ్యాపారులు ఎవరు ఎటువంటి ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ ద్వారా బిల్లుల సేకరణ జరగదని అన్నారు. ఫేక్ కాల్స్ నమ్మి ఎవరు డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఇటువంటి ఫోన్ కాల్స్ పై ఇప్పటికే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు నమోదు చేశామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారాం పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ







ఖమ్మం, **(నేటి శుభోదయ):** తన మిత్రుడు కవి, డిగ్రీ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారామ్ పదవి విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.ఆదివారం సీతారాం ను సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తేచేసుకుంటూ వారు ప్రొఫెసర్ గా పనిచేసిన కాలేజ్, విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడ్డాడని సీతారాం చేసిన సేవలను కొనియాడారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో డిగ్రీ కాలేజ్ న్యాక్ ఏఏ ౦౦ కేటగిరి కోసం చాలా కష్టపడిన ఘనత తనదే. ప్రతి విద్యార్థి మేలు కోరుతూ మార్గదర్శకుడిగా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. సీతారాం కవిగా ఎన్నో నవళులు రచించి ఎంతోమంది ప్రశంసలు పొందారు.నాకు సీతారాం లాంటి స్నేహితుడు దొరకడం చాలా గర్వంగా ఉంది. సీతారాం రాసిన 'కనుక' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.






## భాస్కర్ ను సన్మానించిన ఏలూరి



ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఉద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ప్రజా సేవలో పాల్గొన్నాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిహెచ్ ఓ గా విధులు నిర్వహించిన జి భాస్కర్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఉద్యోగ జేఏసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఉద్యోగుల సమస్యలపై ప్రసంగించారు. అనంతరం టి ఎన్ జి ఓ జిల్లా కార్యవర్గంతో కలిసి భాస్కర్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ దర్శనం కోసం జెండా ఊపి బస్సును ప్రారంభించిన దినేష్ కుమార్



ఖమ్మం , **(నేటి శుభోదయ):** ఖమ్మం రిజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశం ప్రకారం యాదగిరి లక్ష్మీనరసింహ స్వామివారి, స్వర్ణగిరి వేకటేశ్వర ఆలయ దర్శనం ప్రత్యేక బస్సును ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. భక్తుల కోరిక మేరకు ప్రతి ఆదివారం ఉదయం యాదగిరి గుట్ట కు బస్ నడపబడును అని తెలిపారు. . ప్రసిద్ధి గాంచిన కోరిన కోర్కెలను తీర్చే ఏడు వారాల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం, దేవతలు కట్టించిన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ద్రాక్షారామం, 12 వ శక్తిపీఠమైన అమ్మవారి ని దర్శనం చేసుకుని వెంటనే అక్కడనుండి బయలుదేరి ద్వారకా తిరుమల దర్శనం చేపించి ఖమ్మం లో దింపబడును అని తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా ఖమ్మం నుండి జూలై నెల 8 వ తేదీన సాయంత్రం 7 గంటలకు అరుణాచలం బస్ ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రయాణికులు ఆన్లైన్ లో టికెట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలు కు సెల్ నెంబర్ 913644666, 7382858084 నెంబర్లను సంప్రదించండి అని తెలిపారు.

## ఎగిరే ట్యాక్సీలు మనదేశంలో 2026 నాటికి అందుబాటులోకి

## తయారీకి 2 కంపెనీలను ఎంపిక చేసిన డీజీసీఏ

## రూ. 2,000-3,000 వరకు ఎయిర్ ట్యాక్సీ చార్జీ!

# అమెరికాలో తొలిసారి విద్యుత్ విమానాలు



పౌర విమానయాన చరిత్రలోనే తొలిసారిగా జూన్ 3న అమెరికాలో 'అలియా సీఎక్స్300' అనే విద్యుత్ విమానం ఐదుగురు ప్రయాణికులతో విజయవంతంగా గమ్యస్థానాన్ని చేరుకుని చరిత్ర సృష్టించింది. 130 కి.మీ. ప్రయాణానికి దీనికి పట్టిన సమయం 35 నిమిషాలు కాగా, ఇంధనానికి (విద్యుత్‌కు) అయిన ఖర్చు సుమారుగా రూ.700. అంత చౌకగా విమానయానాన్ని సాధ్యం చేయటంలో కొత్త శకానికి నాంది పలికిన ఈ విమానం.. మనదేశ ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీ అభివృద్ధి ప్రయత్నాలకూ పరోక్షంగా ప్రోత్సాహాన్నిచ్చింది. అత్యాధునిక విమాన రవాణా (ఏఏఎమ్)లో భాగంగా ఇప్పటికే కీలక చర్యలు చేపట్టిన మనదేశం వచ్చే ఏడాది నాటికి ఈ విమానాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పనిచేస్తోంది. 2023లో బెంగళూరులో జరిగిన ఒక అధ్యయనంలో.. ప్రైవేటు వాహనాలు వాడే ఉద్యోగుల్లో 57 శాతం, ప్రజా రవాణా ద్వారా ప్రయాణించే ఉద్యోగుల్లో 55 శాతం మంది కార్యాలయాలకు ఆలస్యంగా వస్తున్నారని తేలింది. ఆలస్యం కారణంగా ఏడాదిలో సుమారు 7 లక్షల పని గంటలు నష్టపోయారని అంచనా. 2023లో ట్రాఫిక్ రద్దీ కారణంగా కోల్పోయిన పని గంటల వల్ల ఒక్క బెంగళూరు నగరమే 200 బిలియన్ డాలర్లు నష్టపోయింది. పట్టణాల్లో ఇలాంటి సమస్యలు అధిగమించేందుకు తక్కువ వ్యవధిలో గమ్యానికి చేర్చే అత్యాధునిక విమాన రవాణా (ఏఏఎమ్) ఎంతో ఉపయోగపడుతుందని 'స్కై వేస్ టు ద ఫ్యూచర్ - ఆపరేషనల్ కాన్సెప్ట్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ ఇన్ ఇండియా' నివేదికలో పేర్కొన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్, భారత పౌర విమానయాన మంత్రిత్వశాఖ కలిసి సంయుక్తంగా ఈ నివేదికను రూపొందించాయి.

అంతర్జాతీయ సంస్థలతో కలిసి..

మానవ రహిత ఎయిర్ ట్యాక్సీ, ఎయిర్ మొబిలిటీలో నూతన ఆవిష్కరణల కోసం.. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), యూరోపియన్ యూనియన్ సేఫ్టీ ఏజెన్సీ (ఈఏఎస్ఏ) మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. అంతేకాకుండా, ఈ వ్యవస్థ నిర్వహణ కోసం అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏఓ), అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వంటి వాటితోనూ మనదేశం కలిసి పనిచేస్తోంది. విద్యుత్ ఎయిర్ ట్యాక్సీలపై అధ్యయనం చేసేందుకు డీజీసీఏ 7 వర్కింగ్ గ్రూపులను ఏర్పాటుచేసిందని ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రూపులు దృష్టి సారిస్తున్న అంశాల్లో ప్రధానమైనది వెర్టిపోర్టులు (ఎయిర్ ట్యాక్సీల కోసం ప్రత్యేకించిన ఎయిర్‌పోర్టులు. సాధారణ హెలికాప్టర్ మాదిరిగానే ఎయిర్ ట్యాక్సీలు నిలువుగా టేకాఫ్ అవుతాయి. అదే విధంగా ల్యాండ్ అవుతాయి.). ఇంకా అటానమస్ డ్రోన్ల ట్రాఫిక్ వ్యవస్థ, ఎయిర్ ట్యాక్సీల నిర్వహణ, మరమ్మతులు, నియంత్రణ మార్గదర్శకాలు, సురక్షిత ప్రయాణానికి అవసరమైన మౌలిక వసతుల వంటి అంశాలపై ఈ గ్రూపులు పనిచేస్తున్నాయి.

రెండు దశల్లో విస్తరణ

భారత్‌లో తొలి విద్యుత్ ఎయిర్ ట్యాక్సీ 2026 అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. డీజీసీఏ ఏర్పాటు చేసిన కమిటీలు 2026 నాటికి ఎయిర్ ట్యాక్సీలను మొదట ఢిల్లీ%-%ఎన్ సీఆర్, ముంబై, బెంగళూరులలో ప్రారంభించి, తదుపరి దశలో చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరింపజేసే దిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీల విధి విధానాలు ఖరారు అయ్యాక ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ (ఐజీఇ), అమెరికా ఎయిర్ ట్యాక్సీ తయారీ కంపెనీ 'ఆర్చర్ ఏవియేషన్'తో కలిసి ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనుందట.

చార్జీలు ఎంత ఉండొచ్చు?

ఎయిర్ ట్యాక్సీ చార్జీలు ప్రస్తుతం ఉన్న క్యాబ్ చార్జీల కంటే కాస్త మాత్రమే ఎక్కువగా ఉండొచ్చని భావిస్తున్నారు. ఉదాహరణకు ప్రస్తుతం క్యాబ్‌లో ఢిల్లీ నుండి గుర్గావ్‌కు ఒక మనిషికి రూ. 1,500-2,000 చార్జీ అవుతుండగా, దీనికి ఒకటిన్నర రెట్లు మాత్రమే ఎక్కువగా రూ. 2,000-3,000 వరకు ఎయిర్ ట్యాక్సీ చార్జీ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

ఏమని పిలవాలి?

విద్యుత్ ఎయిర్ ట్యాక్సీని సాంకేతికంగా 'ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్' (ఇ.వి.టి.ఓ.ఎల్.) ఎయిర్‌క్రాఫ్ట్ అంటున్నారు. మొత్తంగా ఈ రవాణా వ్యవస్థని 'అత్యాధునిక విమాన రవాణా (ఏఏఎమ్)' అంటారు.

పనిచేస్తున్న 2 సంస్థలు

డీజీసీఏ రికార్డుల ప్రకారం ప్రస్తుత దేశంలో పౌర విమానయాన రంగంలో ఎయిర్ ట్యాక్సీల తయారీకోసం 2 సంస్థలు పనిచేస్తున్నాయని పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించింది. అవి చెన్నైకి చెందిన 'యుబిఫ్లై టెక్నాలజీస్' లేదా ఈ-ప్లేన్ కంపెనీ. ఐఐటీ మద్రాసులో ప్రాణం పోసుకున్న ఈ కంపెనీ ఎయిర్ ట్యాక్సీ, కార్గో ట్యాక్సీల తయారీలో పనిచేస్తోంది. చండీగఢ్‌కి చెందిన 'సల్వా ఏరో'. ఇది కనీసం ఐదుగురు ప్రయాణించగలిగే ఎయిర్ ట్యాక్సీ రూపకల్పనలో నిమగ్నమై ఉంది.

ఎన్నో ప్రయోజనాలు

' వెర్టిపోర్టులన్నీ సౌర, పవన విద్యుత్‌వంటి సంప్రదాయేతర ఇంధన వనరులతో నడిచేలా చూడాలన్నది కేంద్రం ఆలోచన. అలాగే, ఇవి పూర్తిగా గ్రీన్ పోర్టులుగా పర్యావరణ హితంగా ఉండాలని యోచిస్తోంది. విద్యుత్ ఎయిర్ ట్యాక్సీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోడ్లమీద ట్రాఫిక్ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టొచ్చు కాలుష్య కారక ఉద్గారాలను విడుదల చేయవు. శబ్ద కాలుష్యమూ ఉండదు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు సరకు రవాణా, ఎమర్జెన్సీ సేవలకూ పనికొస్తుంది అత్యాధునిక సాంకేతికత, ప్రమాణాలతో పనిచేస్తాయి కాబట్టి ప్రమాదాలకు ఆస్కారం చాలా తక్కువ సరికొత్త ఉద్యోగావకాశాలు వస్తాయి మారుమూల ప్రాంతాలకు కూడా ఈ ట్యాక్సీ సేవలను అందించవచ్చు

# మంత్రి శ్రీధర్ బాబు నటుడు కాదు



### నిజమైన ప్రజానాయకుడు

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి / పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్-29 (నేటి శుభోదయ): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నటుడు కాదు, ప్రజల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా పని చేసే నిజమైన ప్రజా నాయకుడు అని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు ఆస్కార్ అవార్డు కాదు పద్మభూషణ్, పద్మ విభూషణ్ మరియు భారతరత్న ఇవ్వాలని..మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రామగిరిలో విలేకరులతో మాట్లాడిన ఆయన, మా మంత్రి శతకోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నా, కొన్ని దురుద్దేశ్య విమర్శలు మాత్రమే మిగిలాయి. మంథనిలో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి ఇప్పటికే ఆరు నెలలు పూర్తి అయ్యాయి. స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రియల్ కారిడార్ వంటి అంశాల్లో మంత్రి శ్రద్ధ చూపుతున్నారు అని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి ప్రయోజనానికి రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించినప్పుడు, కొంతమంది బీఆర్ఎస్ అనుచరులతో కలిసి పుట్ట మధు చేసిన ధర్నా తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. అది నిజం కాదా? కావాలంటే మేము నిరూపించడానికి సిద్ధం అని సవాల్ విసిరారు. మంథనికి దేవుడిగా సేవ చేస్తున్న నేత మంత్రి ప్రజలకు దేవుడిలా పనిచేస్తున్నాడు అని పుట్ట మధు చేసిన వ్యాఖ్యను తానే సమర్థిస్తూ, గత నాలుగు దశాబ్దాలుగా మంథని ప్రజలు శ్రీధర్ బాబు కుటుంబాన్ని గెలిపిస్తూ వస్తున్నారని గుర్తు చేశారు. ఓటు ఇచ్చిన వారిని భయపెట్టే నాయకులు ప్రజల హృదయాలలో నిలువరారు. ప్రజలు నీకు గుణపాఠం చెప్పారు. నీ రాజకీయ జీవితం ముగిసిందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు అని తిరుపతి యాదవ్ విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్లె రామ్మూర్తి, ఎస్.ఎస్. అన్వర్, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, గొర్రె నరేష్ యాదవ్, అంబీరు శ్రీనివాస్ పటేల్, ఇనగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పించాలి: 9న దేశవ్యాప్త సమ్మె




దేశాభివృద్ధికి ఒక ముఖ్యమైన కొలమానం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడం. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం.గత దశాబ్దకాలంగా అన్ని రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకా శాలు గణనీయంగా తగ్గిపోయా యి. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ) గత నాలుగున్నర దశాబ్దాల్లో ఇంతటి భారీ స్థాయిలో నిరుద్యోగం ఎన్నడూ లేదని స్పష్టంగా తన నివేదికలో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసి, ఇండియన్ రైల్వేస్ వంటి సంస్థల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు పది లక్షల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటుకు తెలిపింది. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ, దేశం లోపల విపత్తులు సంభవించిన సమయాల్లో ఆదుకునే దేశ రక్షణ (ఆర్మీ) వ్యవస్థలో సైతం లక్షన్నరకు పైగా ఖాళీలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చాయి. అగ్నిపథ్ పథకం ఒక విఫల ప్రయోగం. హడావిడిగా దీన్ని ఏర్పాటు చేయడం, దీనిపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోక పోవడం, కనీసం సమీక్ష కూడా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది! అగ్నివీర్ల సర్వీస్‌ను కేవలం నాలుగేండ్ల వ్యవధికి పరిమితం చేయడం సరైంది కాదు. అతి తక్కువ కాలం మాత్రమే సేవలం దించి ఆ తర్వాత వాళ్లు ఏ రకంగా స్థిరపడగలరు? దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సి టీలు, కళాశాలలు, పాఠశాలలతో సహా మొత్తం విద్యారంగంలో అధ్యా పక, ఉపాధ్యాయ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. దేశంలోని అనేక రంగాల్లో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారు. వీరిలో అనేక మందికి నియామక పత్రాలు కూడా లేవు. లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్, పి.ఫ్, ఆరోగ్య బీమా వంటి కనీస సౌకర్యాలు కొరవడి పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక విద్యా సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతుల్లో ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పని చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగాలు కాకుండా తుమ్మితే ఊడిపోయే విధంగా ఉద్యోగాలు ఉంటే ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల నుండి అంకిత భావం, చిత్తశుద్ధి ఎలా ఆశించగలం? యూపీఏ-1 ప్రభుత్వ హయాం నుండి అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికి ఎంతో మేలు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో లోపాలు ఎదురైనప్పటికీ, దీన్ని మరింత పటిష్టం చేసి ఏడాదికి కనీసం రూ 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయగలిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కీలకం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాధాన్యతను ఏ మాత్రం గుర్తించడం లేదు.

అవసరమైన నిధులూ ఇవ్వడం లేదు. పైగా గ్రామీణ ఉపాధి హామీని అన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని జాతీయ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఎప్ప టినుంచో కోరుతున్నా, దానిపై నోరుమెదపడం లేదు.కేంద్ర ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం మే, 2025లో 15-29 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ యువతలో నిరుద్యోగం రేటు 13.7 శాతానికి, అదే అర్బన్ యువతలో 17.9 శాతానికి పెరిగింది. మహిళల్లో అయితే నిరుద్యోగం 5.8 శాతానికి పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ఇచ్చిన నివేదిక గత దశాబ్ద కాలంలో మొత్తం దేశం యువతలో నిరుద్యోగ రేటు 22 శాతానికి చేరుకుందని పేర్కొంది. మరో పక్క సాఫ్ట్ వేర్ రంగంలోని పరిస్థితులు కూడా ఏమంత సజావుగా లేవు. ఉద్యోగాల భద్రత కొరవడింది. పలు ఐ.టి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేశాయి. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకృతమవు తోంది. పలు కంపెనీల్లో వేతన స్తంభన నెలకొన్నది. దేశ సంపద పెరిగింది. కానీ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ దక్కడం లేదు. ఇది మన వ్యవస్థ ప్రధాన వైఫల్యం. ప్రపంచంలో మన దేశ జీడీపీ ఏ స్థానానికి చేరుకున్నదనే దానికన్నా, ప్రజల ఆదాయాలు, పౌష్టికాహారం, విద్య,ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే దేశ ప్రగతి విషయంలో ప్రమాణికాలుగా తీసుకోవాలి.ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులకు దేశంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాలి. ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కొరత సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, విద్యార్థులు, మేధా వులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.